గురువారం
22-06-2023
విజయవాడ ప్రచురణ
సంపుటి : 72, సంచిక : 01
పేజీలు : 10, వెల : రూ.5.00
Simultaneously published from Vijayawada, Hyderabad, Visakapatnam, Kurnool, Tirupathi, Karimnagar, Khammam
www.visalaandhra.com
స్థాపితం : 1952
విశాలాంధ్ర
VISALAANDHRA Regd No.VJ/042/2021-23
అక్షరాక్షరం అభ్యుదయం
71వ వార్షికోత్సవం

బీజేపీ విచ్ఛిన్న విధానాల ఫలితమే

- మణిపూర్ హింసపై డి. రాజా
- సీపీఐ నాయకత్వంతో మణిపూర్ ప్రతినిధి బృందం భేటీ

న్యూఢిల్లీ: బీజేపీకి చెందిన 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజలను విభజించే విధానానికి ప్రత్యక్ష ఫలితమే మణిపూర్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న అల్లకల్లోలంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ప్రధాన కార్యదర్శి డి. రాజా పేర్కొన్నారు. మణిపూర్‌కు చెందిన ప్రతిపక్ష పార్టీల ప్రతినిధిబృందం బుధవారం ఇక్కడి సీపీఐ కేంద్ర కార్యాలయం అజయ్ భవన్‌ను సందర్శించింది. పార్టీ ప్రధాన కార్యదర్శి రాజాతో సమావేశమైంది. రాజాతో పాటు పార్టీ జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె. నారాయణ, రామకృష్ణ పాండా, జాతీయ కార్యవర్గ సభ్యులు అనీ రాజా ఈ భేటీలో పాల్గొన్నారు. రాష్ట్రంలో

- మిగతా 2 లో

గవర్నర్‌తో సీఎం జగన్ భేటీ

సుప్రీంకోర్టు న్యాయమూర్తి మిశ్రా అభినందన సభకు ఆహ్వానం

విశాలాంధ్ర బ్యూరో- అమరావతి: రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బుధవారం సాయంత్రం రాజ్‌భవన్‌లో భేటీ అయ్యారు. విజయవాడ నగరంలో గురువారం సాయంత్రం సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్

- మిగతా 2 లో

పనితీరే ప్రామాణికం

- ఆ 15 మంది మెరుగుపర్చుకోవాలి
- సర్వేలో గ్రాఫ్ బలంగా ఉంటేనే టికెట్లు
- 175 సీట్లు కచ్చితంగా గెలవాల్సిందే
- జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి
- ఎమ్మెల్యేలు, పార్టీ నేతలకు సీఎం జగన్ దిశానిర్దేశం

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి : ప్రజలకు శాసనసభ్యులు ఎంత దగ్గరగా ఉన్నారన్నదే ప్రామాణికంగా తీసుకుంటామని, సర్వేలో వారి గ్రాఫ్ బావుంటేనే వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇస్తామని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వంపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, కో-ఆర్డినేటర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయిలో సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈనెల 24 నుంచి ప్రారంభమయ్యే 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దీని తర్వాత మరో కార్యక్రమం ఉంటుందన్నారు. గడప గడపకు కార్యక్రమం అత్యంత కీలకమని, దీనిని పార్టీ నేతలంతా సీరియస్‌గా తీసుకోవాలన్నారు. వచ్చే 9 నెలలు అత్యంత కీలకమని, పనితీరు బాగుంటేనే ఎమ్మెల్యేలకు మళ్లీ టికెట్లు ఇచ్చి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కొన్ని కోట్ల మంది మనపై ఆధారపడి ఉన్నారన్న విషయాన్ని పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు గుర్తెరగాలన్నారు. కొంతమంది ఎమ్మెల్యేల పనితీరు బాగోలేదని, అటువంటి వారిని కొనసాగించడం వల్ల వారికీ నష్టం, పార్టీకి నష్టమని పరోక్షంగా హెచ్చరిక చేశారు. సర్వే చేసినప్పుడు మీమీ గ్రాఫ్‌లు బలంగా ఉండాలి. దీని కోసం గడపగడపకు కార్యక్రమం ఉపయోగపడుతుంది. ప్రజలకు చేరువగా ఉండేందుకు చాలా ఉపయోగపడుతుంది. దీనివల్ల మీ గ్రాఫ్ కూడా పెరుగుతుంది. దానివల్ల పార్టీకి మేలు జరుగుతుంది. అలా జరగకపోతే మార్పుక తప్పని పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. తాజా సర్వేలో 15 మంది ఎమ్మెల్యేల పనితీరు సరిగా లేదని, మెరుగుపర్చుకోకపోతే టికెట్లు ఇవ్వలేనని తేల్చిచెప్పినట్లు తెలిసింది. ఎన్నికల ముందు మళ్లీ సర్వే చేయిస్తానని, గెలుస్తారని తేలినవారికే

- మిగతా 2 లో

విశాలాంధ్ర 71వ వార్షికోత్సవ సభ

22-6-2023 సా॥ 4 గంటలకు
చంద్రం బిల్డింగ్స్ (విశాలాంధ్ర), విజయవాడ

అంశం
ప్రచార సాధనాలు - బాధ్యతలు - బాధ్యతారాహిత్యం

ప్రధాన వక్త
ఎన్. వేణుగోపాల్
సంపాదకులు, వీక్షణం మాసపత్రిక

సభాధ్యక్షులు
ముప్పాళ్ళ నాగేశ్వరరావు
విశాలాంధ్ర విజ్ఞాన సమితి అధ్యక్షులు

వక్తలు
ఆర్.వి. రామారావు
సంపాదకులు, విశాలాంధ్ర దినపత్రిక

జి. ఓబులేసు
కోశాధికారి, విశాలాంధ్ర విజ్ఞాన సమితి

వందన సమర్పణ
కూన అజయ్‌బాబు
ఎగ్జిక్యూటివ్ ఎడిటర్, విశాలాంధ్ర దినపత్రిక

అందరూ ఆహ్వానితులే

జల్లి విల్సన్
కార్యదర్శి
విశాలాంధ్ర విజ్ఞాన సమితి

పి. హరినాథరెడ్డి
జనరల్ మేనేజర్
విశాలాంధ్ర విజ్ఞాన సమితి

జగనన్న బాణం రివర్స్?

- వైసీపీలో షర్మిల తుపాన్
- కాంగ్రెస్‌లో విలీన ప్రచారం
- జగన్ కేడర్‌లో ఆందోళన
- వైఎస్ఆర్ జయంతి రోజు కీలక నిర్ణయం!

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి : వైసీపీలో వైఎస్ షర్మిల రాజకీయ తుపాను రేపుతోందా?, జగనన్న బాణం రివర్స్ అవ్వనుందా? అనేదీ ఏపీ రాజకీయాల్లో సర్వత్రా చర్చనీయాంశమైంది. ప్రధానంగా వైసీపీ కేడర్‌లో అలజడి ఆరంభమైంది. ఆమె స్థాపించిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ (వైఎస్ఆర్ టీపీ) ని కాంగ్రెస్‌లోకి విలీనం చేస్తున్నట్లుగా ఇటీవల నుంచి పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే షర్మిల నిర్ణయం చాలా తప్పు అంటూ ఏపీలోని వైసీపీ అభిమాన సోషల్ మీడియా నిర్వాహకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇటీవల కర్నాటకకు వెళ్లి ఓ కాంగ్రెస్ ముఖ్య నేతను షర్మిల కలిసి రావడమూ ఇందుకు బలం చేకూర్చుతోంది. ఇంతవరకూ కాంగ్రెస్‌లో చేరికపై షర్మిలగాని, ఆమె పార్టీ నేతలుగానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. తెలంగాణ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అక్కడ ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఇటీవల కాంగ్రెస్‌లోకి

- మిగతా 2 లో

సాగు నీటి ప్రాజెక్టుల కోసం
ఉద్యమం

- 26న పోలవరం వద్ద భారీ సభ
- అనంత రైతు గర్జన సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

7లో

© విశాలాంధ్ర 71వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
THE LARGEST CIRCULATED TELUGU WEEKLY
స్వాతి
సపరివార పత్రిక
SARA'SWATI' NAMASTHUBHYAM
39.59 లక్షలు

SARA'SWATI' దేవిలో SWATI వుంది. సరస్వతీతనయ గనుకే 'సరస్వతీ మానసపుత్రిక స్వాతి' అయ్యింది. అక్షర తపస్సు నుంచి ఉద్భవించిన సాహితీ సరస్వతే స్వాతి సరస్వతీదేవి చతుర్భుజాలలోని ఓ చేతిలో వుండే పుస్తకమే స్వాతి.
'సీరియల్స్'ను పుష్పాలుగా, 'కథల'ను దీపతోరణంగా, 'స్పెషల్ ఫీచర్స్' ధూపంగా, రెగ్యులర్ శీర్షికలలోని 'సత్యాన్వేషణ' ఛత్రంగా, 'వరఫలం' చామరంగా, 'కదిలే బొమ్మల కబుర్లు' తాంబూలంగా, 'ఫర్ U' నీరాజనంగా 'ఈ శీర్షిక మీదే' మంత్రపుష్పంగా, మిగిలినవాటితో రాజోపచార, దేవోపచార, భక్త్యోపచార, శక్త్యోపచారాలతో సరస్వతీదేవిని మాసం మాసం వారం వారం పూజిస్తోంది 'స్వాతి' 'శీఘ్రం వినాశాయ మనోగతమంధకారమ్' అనేది సరస్వతీ ప్రార్థన.
స్వాతిని చదివితే మనసులోని అంధకారం సత్వరంగా మాయమవుతుందని చెప్పడం మా అభ్యర్థన. సాహితీయజ్ఞంలో సరస్వతిని ఉపాసించే మీరు స్వాతి పాఠకదేవుళ్ళు.
గత ఐదు దశాబ్దాలకుపైగా స్వాతి సచిత్ర మాసపత్రిక, మూడు దశాబ్దాలకుపైగా స్వాతి సపరివార పత్రిక నిరాఘాటంగా, అప్రతిహతంగా దూసుకువెళ్తున్నాయంటే అందుకు కారణం సరస్వతీమాత కరుణా కటాక్ష వీక్షణాలు ఆ దేవిని ఉపాసించే స్వాతి పాఠకదేవుళ్ళకు శిరసు వంచి నమస్కరిస్తున్నాం.
Kiran - VJA. 9290931310

భారత్ వృద్ధిపై మోదీ చర్చ

- అభివృద్ధి, భౌగోళిక, రాజకీయ సమస్యలపై సంభాషణ
- పెట్టుబడులను ఆహ్వానించిన ప్రధాని

2లో

ఇదీ లోకం!

కొంపదీసి, మీరు కూడా అలాగే రాసి పాసయ్యారా?

భారత్ వృద్ధిపై మోదీ చర్చ

- అమెరికా మేథావులు, నిపుణులతో విస్తృత సమావేశాలు
- అభివృద్ధి, భౌగోళిక, రాజకీయ సమస్యలపై సంభాషణ
- పెట్టుబడులను ఆహ్వానించిన ప్రధాని

వాషింగ్టన్: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారం అమెరికాకు చెందిన ప్రముఖ మేథావులు, నిపుణులతో విస్తృత సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశ వృద్ధి గురించి వారికి వివరించారు. ప్రముఖ అమెరికన్ ఆర్థిక వేత్త ప్రొఫెసర్ పాల్ రోమర్, పెట్టుబడిదారుడు, హెడ్జ్ ఫండ్ సహ వ్యవస్థాపకుడు, బ్రిడ్జ్ వాటర్ అసోసియేట్స్ రే డాలియో, ఇతర ప్రముఖ మేథావులను మోదీ కలుసుకొని పరస్పరం అభిప్రాయాలను పంచుకున్నారు. ఆర్థిక వృద్ధిని పెంపొందించడానికి తమ ప్రభుత్వ సంస్కరణ పథం గురించి వారికి మోదీ వివరించారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ అమెరికాకు చేరుకున్నారు. ఆధార్ వినియోగం, డిజిలాకర్ వంటి వినూత్న సాధనాలు సహా భారతదేశ డిజిటల్ ప్రయాణంపై మోదీ, ప్రొఫెసర్ రోమర్ చర్చలు జరిపారు. పట్టణాభివృద్ధికి భారత్ చేపడుతున్న అనేక కార్యక్రమాలపై కూడా చర్చించారు. 'ఆర్థికవేత్త, నోబెల్ గ్రహీత, ప్రొఫెసర్ పాల్ రోమర్‌ను కలిసినందుకు సంతోషిస్తున్నాను. జీవితాలను మెరుగుపరచడానికి సాంకేతికతను ఉపయోగించుకోవడంపై మేము విస్తృతంగా చర్చించాము. మా నగరాలను మరింత స్థిరంగా, ప్రజలకు స్నేహపూర్వకంగా ఎలా మార్చాలనే దాని గురించి కూడా మాట్లాడాము' అని మోదీ సమావేశం తర్వాత ట్వీట్ చేశారు. డాలియోతో తన సంభాషణలో మోదీ ఆర్థిక వృద్ధిని పెంపొందించడానికి ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. భారత్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాల్సిందిగా మోదీ ఈ సందర్భంగా డాలియోను ఆహ్వానించారు. 'నా స్నేహితుడు, ప్రముఖ రచయిత, పెట్టుబడిదారు రే డాలియోను కలిశాను. భారతదేశంలో పెట్టుబడులను మరింతగా పెంచాలని ఆయనను కోరాను. మన ప్రభుత్వ సంస్కరణ పథం గురించి కూడా మాట్లాడారు' అని మోదీ ట్వీట్ చేశారు. అలాగే ఆస్ట్రోఫిజిసిస్ట్, రచయిత, సైన్స్ కమ్యూనికేటర్ అయిన నీల్ డి గ్రాస్ టైసన్‌ను కూడా మోదీ కలుసుకున్నారు.. యువతలో శాస్త్రీయ స్వభావాన్ని పెంపొందించడంపై అభిప్రాయాలను పంచుకున్నారు. భారతదేశం చేపడుతున్న వివిధ అంతరిక్ష పరిశోధనా మిషన్లతో సహా అంతరిక్ష రంగంలో భారతదేశ వేగవంతమైన పురోగతిపై వారు సుదీర్ఘంగా చర్చించారని విదేశాంగ మంత్రిత్వ శాఖ బుధవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది. మోదీ, టైసన్ భారతదేశం కొత్తగా ప్రారంభించిన జాతీయ అంతరిక్ష విధానం క్రింద ప్రైవేట్ రంగానికి, విద్యాపరమైన సహకారం గురించి కూడా చర్చించారు. అమెరికా బౌద్ధ పండితుడు, రచయిత, పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ రాబర్ట్ థుర్మాన్ ప్రధాని మోదీని కలిశారు. ప్రపంచ సవాళ్లకు పరిష్కారాలను కనుగొనడంలో బౌద్ధ విలువలు మార్గదర్శక కాంతిగా ఎలా పనిచేస్తాయనే దానిపై మోదీ, థుర్మాన్ దృక్కోణాలను మార్పిడి చేసుకున్నారు. విశిష్ట అమెరికన్ గణిత గణాంకవేత్త, విద్యావేత్త, ప్రజా మేధావి, రచయిత ప్రొఫెసర్ నాసిమ్ నికోలస్ తలేబ్‌తో కూడా భేటీ అయ్యారు. భారతదేశంలో పెరుగుతున్న స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను ప్రత్యేకంగా ప్రస్తావించారు. గ్రామీ అవార్డు గ్రహీత భారతీయ-అమెరికన్ గాయని ఫల్గుణి షాను కూడా మోదీ కలుసుకున్నారు. ఆరోగ్యకరమైన, పర్యావరణ అనుకూలమైన మిల్లెట్ల గురించి అవగాహన పెంచే 'అబండెన్స్ ఇన్ మిల్లెట్స్' పాట కోసం షాను ప్రశంసిస్తూ, ఆమె సంగీతం ద్వారా భారత్, అమెరికా ప్రజలను ఒకచోట చేర్చిందన్నారు. ఆరోగ్య రంగానికి చెందిన ప్రముఖ అమెరికా నిపుణుల బృందంతో జరిపిన భేటీలో నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ కోసం డిజిటల్ టెక్నాలజీల వినియోగం, ఇంటిగ్రేటివ్ మెడిసిన్‌పై ఎక్కువ దృష్టి పెట్టడం, మెరుగైన ఆరోగ్య సంరక్షణ సన్నద్ధతతో సహా ఆరోగ్య రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

'ఆరోగ్య సంరక్షణ నిపుణుల బృందంతో సమాచార చర్చ జరిగింది. భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ సామర్థ్యాలను పెంపొందించే మార్గాలపై వారు తమ గొప్ప దృక్కోణాలను పంచుకున్నారు. ఈ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమీకృతం చేయడంలో మేము చేసిన కృషి, టీబీ నిర్మూలన వంటి మన ప్రయత్నాల గురించి వారికి వివరించాను' అని మోదీ ట్వీట్ చేశారు. మోదీ అనేక అమెరికా మేథావుల నుంచి నిపుణులతో కూడా సమావేశమయ్యారు, అభివృద్ధి, భౌగోళిక, రాజకీయ సమస్యలపై చర్చించారు. వ్యవసాయం, మార్కెటింగ్, ఇంజనీరింగ్, ఆరోగ్యం, శాస్త్ర, సాంకేతికత వంటి విభిన్న రంగాలకు చెందిన అమెరికా విద్యావేత్తల బృందాన్ని కూడా కలిశారు. 'న్యూయార్క్ నగరంలో విద్యావేత్తల బృందంతో విస్తృతమైన పరస్పర చర్య జరిగింది. నైపుణ్యాలు, ఆవిష్కరణలపై దృష్టి సారించి భారతదేశంలో విద్యా రంగాన్ని ఎలా బలోపేతం చేయాలనే దానిపై వారు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. మన జాతీయ విద్యా విధానం పరివర్తన సంభావ్యత గురించి నేను మాట్లాడాను' అని మోదీ ట్వీట్ చేశారు.

కుప్పకూలిన ఫ్లైఓవర్ స్లాబ్

విశాలాంధ్ర -హైదరాబాద్: నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ పైకప్పు కూలిన ఘటనలో పదిమంది గాయాలపాలయ్యారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఎల్బీనగర్ సాగర్ రింగ్ రోడ్డు నుంచి ఎల్బీనగర్ చౌరస్తా వరకూ నిర్మిస్తున్న ఫ్లైఓవర్ వద్ద బుధవారం ఈ ఘటన చోటు చేసుకుంది. పిల్లర్ పిల్లర్‌కు మధ్య ఉన్న పైకప్పు కుప్పకూలింది. ప్రమాద సమయంలో స్లాబ్ పై పది మంది కార్మికులు పనులు చేస్తున్నారు. వారంతా గాయపడ్డారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను స్థానికంగా ఉన్న హాస్పిటల్‌కి తరలించారు. కార్మికులు బీహార్, యూపీకి చెందిన వారిగా గుర్తించారు. ఘటన స్థలాన్ని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పరిశీలించారు. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజం వివరణ ఇస్తూ... రాత్రి మూడు గంటల సమయంలో ర్యాంప్ కూలడం జరిగిందని చెప్పారు. దానిపై పని చేసే పదిమందికి గాయాలయ్యాయన్నారు. వారిలో తీవ్రంగా గాయపడిన ఇద్దరిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించామని తెలిపారు. ప్రమాదం జరిగిన అంశంపై విచారణ చేస్తున్నామని చెప్పారు. ఫ్లైఓవర్ ప్రమాద ఘటనలో గాయపడిన వారిలో జితేందర్ కుమార్, రవికుమార్, గోపాల్ కృష్ణ, పునీతకుమార్, రోహిత్, శంకర్ లాల్, హరేరాంకుమార్, భీక్షీలు ఉన్నారు. వీరిలో గోపాలకృష్ణ రంగారెడ్డి జిల్లాకు చెందిన వ్యక్తి కాగా ఆయన ఇంజినీర్‌గా పని చేస్తున్నారు. మిగిలిన వారంతా యూపీ, బీహార్‌కు చెందిన వారిగా గుర్తించారు.

క్షతగాత్రులకు కేటీఆర్ పరామర్శ

ఫ్లైఓవర్ వద్ద జరిగిన ప్రమాదంలో గాయపడిన వారిని పురపాలక శాఖ మంత్రి కే.తారకరామారావు సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రి లో పరామర్శించారు. వారికి అందిస్తున్న చికిత్స గురించి డాక్టర్లను ఆరా తీశారు. గాయపడిన వారికి ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని, చికిత్సకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తుందని, ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని మంత్రి కేటీఆర్ వారికి భరోసా ఇచ్చారు. జరిగిన ఘటన దురదృష్టకరమన్న కేటీఆర్, ఈ ప్రమాదంపై పురపాలక శాఖ పూర్తిస్థాయి విచారణ చేపడుతుందని తెలిపారు.

ప్రమాదానికి కారణమైన అంశాలపై జీహెచ్ఎంసీ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఆధ్వర్యంలో ముగ్గురితో కూడిన కమిటీకి అదనంగా జేఎన్టీయూ యూనివర్సిటీ ఆధ్వర్యంలో విచారణ చేయించి, ప్రమాద కారణాలను తెలుసుకుంటామన్నారు. వర్కింగ్ ఏజెన్సీ నిర్లక్ష్యం వలన ప్రమాదం జరిగితే, కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మంత్రి కేటీఆర్ వెంట మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ, పురపాలక శాఖ కమిషనర్ అరవింద్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

బీజేపీ విచ్ఛిన్న విధానాల ఫలితమే

(మొదటిపేజీ తరువాయి)

ప్రస్తుతం నెలకొన్న హింసాత్మక, అస్థిర పరిస్థితులను ప్రతినిధి బృందం సీపీఐ నాయకత్వానికి వివరించింది. రాష్ట్రంలో తక్షణమే సాధారణ పరిస్థితులు, శాంతి నెలకొల్పేందుకు తమ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని ప్రతినిధిబృందానికి రాజా ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు. అనంతరం రాజా విలేకరులతో మాట్లాడుతూ, మణిపూర్‌లో కొనసాగుతున్న కల్లోలం బీజేపీకి చెందిన 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజలను విభజించే విధానానికి ప్రత్యక్ష ఫలితమని అన్నారు. అన్ని అభిప్రాయాలను, ప్రజలను విశ్వాసంలోకి తీసుకొని మణిపూర్‌లో సాధారణ స్థితిని, శాంతిని పునరుద్ధరించడం ద్వారా సంక్షోభానికి రాజకీయ పరిష్కారాన్ని సాధించాలనీ, మణిపూర్‌లోని అన్ని వర్గాల ప్రజలు శాంతి, ప్రశాంతతను కాపాడాలని సీపీఐ విజ్ఞప్తి చేస్తోందని చెప్పారు. ఇంతజరుగుతున్నా ప్రధాని ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. సీపీఐ నాయకులను కలిసిన మణిపూర్ బృందంలో మాజీ ముఖ్యమంత్రి ఒక్రాం ఇబోబి సింగ్, సీపీఐ మణిపూర్ రాష్ట్ర కార్యదర్శి ఎల్. తోయిరెన్, మాజీ కార్యదర్శి ఎల్ సొతిన్‌కుమార్ ఇతరులు ఉన్నారు.

గవర్నర్‌తో సీఎం జగన్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

ప్రశాంత్ కుమార్ మిశ్రాకు ప్రభుత్వం తరపున సత్కారం, విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రావాల్సిందిగా గవర్నర్‌ను ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆహ్వానించారు. ఈసందర్భంగా గవర్నర్‌ను దుశ్శాలువా, మెమెంటోతో సీఎం సత్కరించారు. ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సుదీర్ఘకాలం పనిచేసిన జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ఇటీవలే సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఇటీవల హైకోర్టు బార్ అసోసియేషన్ కూడా ఆయనను ఘనంగా సన్మానించింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ నెల 22వ తేదీ సత్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి గవర్నర్‌ను రావల్సిందిగా కోరుతూ సీఎం స్వయంగా కల్సి ఆహ్వానించారు.

పనితీరే ప్రామాణికం

(మొదటిపేజీ తరువాయి)

టికెట్లు ఇస్తానని చెప్పినట్లు సమాచారం. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహణలో 15 మంది ఎమ్మెల్యేలు వెనుకబడ్డారని ముఖ్యమంత్రి జగన్ తెలిపారు. వచ్చే సమీక్ష నాటికి పని తీరు మెరుగు పరుచుకోవాలని వారికి సూచించారు. గడప గడపకు కొనసాగింపుగా చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమంపై వలంటీర్లకు శిక్షణ ఇవ్వాలని సీఎం నిర్దేశించారు. ఈ నెల 24 నుంచి నెల రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో మొత్తం సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ, గృహసారధులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలులో ఇంకా మిగిలిపోయిన వారు ఎవరైనా ఉంటే గుర్తించి వారికి మంజూరు చేస్తారని వివరించారు. ప్రతి కుటుంబాన్ని జల్లెడ పట్టే ఈ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు అవసరమైన కుల, ఆదాయ, జనన, మరణ, వివాహ ధ్రువపత్రాలు, రేషన్ కార్డుల్లో పేర్ల నమోదు, కార్డుల విభజన సహా 11 రకాల ధ్రువపత్రాలు వెంటనే జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సోషల్ మీడియా కూడా చాలా ముఖ్యమని, గ్రామ స్థాయి నుంచి సోషల్ మీడియా టీమ్‌లు తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని సీఎం పిలుపునిచ్చారు.

శానిటేషన్-ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలపై వేధింపులు నిలిపివేయాలి: ఈశ్వరయ్య డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో శానిటేషన్, ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలను కార్పొరేషన్, మున్సిపల్ కమిషనర్‌లు సస్పెన్షన్ల పేరుతో వేధిస్తున్నారని, తక్షణం వాటిని నిలిపివేయకుంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వ శానిటేషన్, ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీల అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య హెచ్చరించారు. బుధవారం ఇక్కడి ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించి తక్కువ స్థాయి ఉద్యోగం అయినా పని చేస్తున్న శానిటేషన్, ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలను చెత్త పన్ను వసూలులో వెనకబడ్డారని, ఉదయం 5.30 సమయానికే విధులకు హాజరు కావడం లేదంటూ కక్ష పూరిత చర్యలకు దిగి సస్పెండ్ చేయటం తగదన్నారు. ఎనిమిది మంది గ్రామ సచివాలయం కార్యదర్శులను విశాఖ మునిసిపల్ కమిషనర్ కక్ష పూరితంగా సస్పెండ్ చేశారని చెప్పారు. ఆదాయానికి గండి పడుతుందని రాష్ట్ర చరిత్రలో ఏ ఉద్యోగులకు రానన్ని సస్పెండ్‌లు, షోకాజ్‌లు వీరికి మాత్రమే జారీ చేశారని తెలిపారు. విశాఖ, విజయవాడ, జగ్గయ్యపేట, పిడుగురాళ్ల, మాచర్ల మునిసిపాలిటీలలో ఇలా జరిగిందన్నారు. వారికి సంబంధం లేని మేస్త్రి పనులు ఇచ్చి చేయమని చెబితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. వార్డు శానిటేషన్-ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలు ఉద్యోగం చేరే సమయంలో ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం సచివాలయంలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటలకు వరకు విధులు నిర్వహించాలన్నారు. కానీ గత మూడున్నర సంవత్సరాల నుంచి వీరిచేత ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు విధులు చేయిస్తూ సెలవులు కూడా ఇవ్వకుండా వేధిస్తున్నారని తెలిపారు. . మరికొన్ని మునిసిపాలిటీల్లో సచివాలయం సమయపాలన పాటిస్తున్న సెక్రటరీలను భయపెడుతూ సరెండర్ చేస్తాము... సస్పెండ్ చేస్తామంటూ వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు నుంచి నల్ల బ్యాడ్జిలు ధరించి కార్యదర్శులు విధులకు హాజరయ్యారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్రంలో సస్పెన్షన్లకు గురైన సెక్రటరీలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం నల్ల రిబ్బనులు ధరించి, కళ్లకు నల్ల వస్త్రాలు కట్టుకుని వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పి.రాజేంద్ర బాబు, జిల్లా కార్యదర్శి లంకా గోవిందరాజులు, విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కోశాధికారి ఎం.సాయికుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

చైనా కమ్యూనిస్ట్ యూత్ లీగ్ కాంగ్రెస్ ప్రారంభం

బీజింగ్ : బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ పీపుల్‌లో కమ్యూనిస్ట్ యూత్ లీగ్ ఆఫ్ చైనా (సివైఎల్‌సి) 19వ జాతీయ కాంగ్రెస్ ప్రారంభమైంది. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా (సీపీసీ) అధ్యక్షుడు జిన్‌పింగ్, ఘావో లెజి, వాంగ్ హుంగ్, డింగ్‌క్సియాంగ్, లి క్వి ఇతర నాయకులు ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. సీపీసీ సెంట్రల్ కమిటీ తరపున కాయ్ కి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్‌కు సభ్యులు అపూర్వమైన స్వాగతం పలికారు. 73 మిలియన్లకు పైగా సివైఎల్‌సి సభ్యుల తరపున, దేశవ్యాప్తంగా దాదాపు 1,500 మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సీపీసీ సెంట్రల్ కమిటీ నాయకత్వంలో, సివైఎల్‌సి సోషలిజంతో కూడిన నూతన యుగానికి నాంది పలికిందని సీపీసీ సెంట్రల్ కమిటీ తరపున కాయ్ కి పేర్కొన్నారు. సివైఎల్‌సి రాజకీయ దృక్పథం, ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సామర్థ్యాన్ని బలోపేతం చేసిందని చైనాను అన్ని విధాలుగా ఆధునిక సోషలిస్టు దేశంగా నిర్మించేందుకు సివైఎల్‌సీ తోడ్పాటు పలికిందన్నారు. చైనా ఆధునీకరణతోపాటు అన్ని రంగాలలో చైనా పునరుజ్జీవనాన్ని ముందుకు తీసుకెళ్లడం సివైఎల్‌సి ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. చైనా యువత ఉద్యమస్ఫూర్తితో కొత్త యుగంలో పని చేస్తుందని కై అన్నారు. చైనా యువత ఆదర్శాలు, బాధ్యత, దృఢత్వం, అంకితభావంతో కృషి చేయాలని కాయ్ కోరారు. కాలానికి, చరిత్రకు ప్రజల అంచనాలకు అనుగుణంగా నూతన ఫలితాలను అందించడానికి యువత నిరంతర ప్రయత్నాలు చేయాలని సూచించారు. దేశంలోని యువతను ఏకం చేయాలని, కొత్త లక్ష్యాలతో ముందుకు సాగడానికి, నూతన యుగంలో సహకారాన్ని అందించడానికి కాయ్ పిలుపునిచ్చారు. ఆల్-చైనా ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (ఏసీఎఫ్‌టీయూ) పార్టీ సభ్యుల గ్రూప్ సెక్రటరీ జు లియుపింగ్, ఆల్-చైనా ఉమెన్స్ ఫెడరేషన్, చైనా ఫెడరేషన్ ఆఫ్ లిటరరీ అండ్ ఆర్ట్ సర్కిల్స్ తరపున కాంగ్రెస్‌కు అభినందనలు తెలిపారు. ఉమ్మడిగా మంచి సంప్రదాయాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యువతకు సైద్ధాంతిక, రాజకీయ మార్గదర్శకాలను బలోపేతం చేయడం, యువకులను సమీకరించడంపై ఒక నివేదికను రూపొందించారు.

ఇటలీ-క్యూబా సంబంధాలు బలోపేతం

రోమ్: ఇటలీ-రోమ్ దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయాలని ఇటలీ అధ్యక్షుడు సెర్గియో మట్టరెల్లా కాంక్షించారు. ఇటలీలో పర్యటిస్తున్న క్యూబా అధ్యక్షుడు డియాజ్-కానెల్‌తో సెర్గియో జరిపిన ప్రత్యేక సమావేశంలో రెండు దేశాల మధ్యద్వైపాక్షిక సంబంధాల బలోపేతాన్ని పునరుద్ఘాటించారు. ఈ సమావేశానికి క్యూబా విదేశాంగ మంత్రి బ్రూనో రోడ్రిగ్జ్, డిప్యూటీ విదేశాంగ మంత్రి అనయాన్సీ రోడ్రిగ్జ్, ఇటలీలోని క్యూబా రాయబారి మిర్తా గ్రాండా హాజరయ్యారు. రెండు దేశాలకు చెందిన పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన అనేక అంశాలు ఈ సమావేశంలో చర్చించినట్లు దౌత్య వర్గాలు నివేదించాయి. క్యూబా, ఇటలీల మధ్య చారిత్రాత్మక, స్థిరమైన ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయాలని ప్రగాఢంగా సంకల్పించాయి. ఇటలీ క్యూబా టాప్-10 వాణిజ్య భాగస్వాములుగా రేట్ చేయబడింది, మాట్టెరెల్లా ఏప్రిల్ 2018లో డియాజ్-కానెల్‌కు పంపిన నోట్‌లో "మన దేశాలను ఏకం చేసే చారిత్రాత్మక, బలమైన స్నేహ సంబంధాలే ద్వైపాక్షిక సంబంధాలకు పునాది" అని నొక్కిచెప్పారు,

జగనన్న బాణం రివర్స్?

(మొదటిపేజీ తరువాయి)

వలసలు ఊపందుకుంటున్నాయి. అదే సమయంలో షర్మిల పార్టీని కాంగ్రెస్‌లోకి విలీనం చేస్తారనే ప్రచారం ఉంది. రాబోయే వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకుని షర్మిల ఈ కీలక నిర్ణయం ప్రకటిస్తారని సమాచారం. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా కడప జిల్లాలోని ఇడుపులపాయకు కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు మరికొందరు కీలక నేతలు విచ్చేసి నివాళులర్పిస్తారన్న ప్రచారం జోరుగా ఉంది. ఇదే నిజమైతే ఏపీలోని వైసీపీకి చావుదెబ్బ తగులుతుంది. ఆ ప్రభావం వైసీపీ పైనా పడుతుంది. షర్మిల చేరికను టి.కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. షర్మిల ఆంధ్రా ప్రాంతానికి చెందిన వారనీ, నేను ఉన్నంత వరకూ ఆమెను కాంగ్రెస్‌లోకి చేరనీయబోనంటూ తెగేసి చెప్పారు. అదే సమయంలో ఏపీ రాజకీయాల్లోకి షర్మిల వెళ్లి, అక్కడి కాంగ్రెస్ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరిస్తే పూర్తిగా స్వాగతిస్తాననంటూ ప్రకటించారు. అటు తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేతలు వి.హనుమంతరావు తదితరులు మాత్రం షర్మిల పార్టీతో పొత్తులు ఉండబోవని, పార్టీని విలీనం చేస్తే స్వాగతిస్తామని, ఏదైనా తమ పార్టీ జాతీయ నాయకత్వమే నిర్ణయం తీసుకోవాలంటూ వ్యాఖ్యానించారు.

షర్మిల పార్టీ బలోపేతం ఏది?

తెలంగాణలో వైఎస్ షర్మిల పెట్టిన వైఎస్ఆర్‌టీపీ ఆశించిన స్థాయిలో బలోపేతం కాలేదు. ఇతర పార్టీల నుంచి ముఖ్యనేతలెవ్వరూ ఆ పార్టీలో చేరలేదు. అధికార బీఆర్ఎస్ పార్టీ అనుసరిస్తున్న విధానాలపై షర్మిల పెద్దఎత్తున పోరాటం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించి, ప్రజా సమస్యలను ఆమె ఎత్తి చూపుతున్నారు. ప్రధానంగా నిరుద్యోగ సమస్యపై ప్రతి మంగళవారం దీక్షలను నిర్వహించి, కేసీఆర్ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారు. అయినా ఆశించిన స్థాయిలో షర్మిల పార్టీ బలోపేతం కాలేదు. వచ్చే ఎన్నికల్లో ఖమ్మం జిల్లా నుంచి ఆమె తన పార్టీ తరపున పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఒంటరిగా పోటీలోకి దిగితే గెలుపుపై దీమా స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. దానికితోడు ఎలాంటి బలం లేకుండా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ఎదుర్కోవడం కష్టంగా మారనుంది. దీంతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కుదిరితే పొత్తు, లేకుంటే విలీనం చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు ప్రచారం ఉంది. దీనిపై షర్మిలగాని, ఆ పార్టీ నేతలుగాని ఇంతవరకూ ఖండించకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

సీఎంను కలిసిన విజయమ్మ

ఇటీవల ఏపీ సీఎం జగన్ నివాసానికి వైఎస్ విజయమ్మ వచ్చారు. ఆ తర్వాత ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఇంటికి ఆమె వెళ్లారు. ఈ భేటీలో సీఎం జగన్, విజయమ్మ మధ్య కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం. ఖమ్మం జిల్లాకు చెందిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరనున్నారు. గతంలో ఆయన వైసీపీ నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. కాంగ్రెస్‌లోకి షర్మిల వస్తే తెలంగాణలోని వైఎస్ రాజశేఖరరెడ్డి వర్గం ఆహ్వానిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం, షర్మిలకు మధ్య మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు దౌత్యం నడుపుతున్నట్లు తెలిసింది. షర్మిల కాంగ్రెస్‌లో చేరితే ఏపీలో వైసీపీకి తీవ్ర నష్టం వాటిల్లుతుంది. సొంత చెల్లి పార్టీ పెడితేనే ఆ పార్టీపై వ్యతిరేకత నెలకొంది. ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరితే ఆమె ప్రస్థానం తెలంగాణకే పరిమితం కాకుండా, వ్యూహాత్మకంగా ఏపీకి విస్తరించే అవకాశం ఉంది. ఇదే జరిగితే జగన్ వదిలిన బాణం రివర్స్ అవుతుంది. రాబోయే రోజుల్లో జగన్‌కు ప్రత్యామ్నాయ శక్తిగా షర్మిల ఎదిగే అవకాశాలున్నాయి.

నాడు జగన్‌పై అన్యాయంగా అక్రమ కేసులు పెట్టి జైలు పాల్జేసిన కాంగ్రెస్‌తో షర్మిల ఎలా జతకడుతుందని అంటూ ఏపీ వైసీపీ శ్రేణులు తీవ్రంగా తప్పుపడుతున్నారు. అటు జగన్ దెబ్బతో ఏపీలో డీలా పడిన కాంగ్రెస్‌ను ఆయన సోదరి షర్మిలతో తెలుగు రాష్ట్రాల్లో బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ అధిష్టానం బలమైన వ్యూహం నడుపుతున్నట్లు తెలిసింది.

విద్యుత్ చార్జీలు పెంపు భారం 51 వేల కోట్లు

అనంతపురం ధర్నాలో రామకృష్ణ

విశాలాంధ్ర - అనంతపురం అర్బన్ : స్మార్ట్ మీటర్ల పేరుతో రైతులు, ప్రజలపై 10సంవత్సరాల పాటు వీర బాదుడు బాదేందుకు సీఎం జగన్ సన్నాహాలు చేస్తున్నారనీ, ఈ చర్యని నిరసిస్తూ ఈ నెల 30న వామపక్షాలు రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కార్యాలయాల వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడుతున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. అనంతపురంలోని పాతఊరు విద్యుత్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పెంచిన కరెంటు చార్జీలు తగ్గించేంత వరకు తమ పోరాటం కొనసాగిస్తామన్నారు.

ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టేందుకు కాంగ్రెస్, టీడీపీ, జనసేనతో కలిసి సమైక్య ఉద్యమానికి నాంది పలుకుతామన్నారు. కరెంట్ బిల్లు గతంలో 80రూపాయలు వస్తూ ఉంటే ప్రస్తుతం 365 రూపా యలు వస్తూ ఉందని. సామాన్య వ్యక్తి జీవనం కొనసాగించడం ఎలాగని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్య దర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున,నగర కార్యదర్శి శ్రీరాములు, సహాయ కార్యదర్శులు రమణ, అల్లిపీర, కార్యవర్గ సభ్యులు,నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జాస్మిన్, శ్రీసాయి హత్య కేసులో

13 మందికి జీవిత ఖైదు

అడవులదీవి కేసులో సంచలన తీర్పు

విశాలాంధ్ర-రేపల్లె : తీర ప్రాంతం అడవులదీవిలో అలజడి సృష్టించిన జాస్మిన్, శ్రీసాయి హత్య కేసులో తెనాలి 11వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి జి.మాలతి బుధవారం సంచలన తీర్పును వెలువరించారు. అడవులదీవి పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ నెం 28/2016 అండర్ సెక్షన్ 147, 148, 307, 302, రెడ్‌విత్ 34 ఐపీసీ క్రింద మొత్తం 21 మందిపై కేసు నమోదయింది. వీరిలో 13 మందికి జీవిత ఖైదుతో పాటు రూ.52 వేలు జరిమానా విధించారు. నలుగురు వ్యక్తులు వివిధ కారణాలతో తీర్పు వెలువడే సమయానికి మరణించారు. మరో నలుగురు మహిళలపై నేరం రుజువు కాకపోవడంతో నిర్దోషులుగా ప్రకటించారు. కేసు పూర్వాపరాలను పరిశీలిస్తే... 2016, జులై 18న అప్పటి ఉమ్మడి గుంటూరు జిల్లా, నిజాంపట్నం మండలం అడవులదీవి మహమ్మదీయపాలెంలో జాస్మిన్ అనే యువతి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. జాస్మిన్‌పై లైంగిక దాడికి ప్రయత్నించి, హత్య చేశారనే అనుమానంతో ఆమె ప్రేమించిన వేముల శ్రీసాయి, అతని స్నేహితుడు జొన్న పవన్‌ను మహమ్మదీయపాలెంలో చెట్టుకు కట్టేసి చితకబాదారు. వారిలో వేముల శ్రీసాయి అనే యువకుడు మృతి చెందాడు. మరో యువకుడు జొన్నా పవనకుమార్ ఆస్పత్రిలో చికిత్స పొంది ప్రాణాలు కాపాడుకున్నాడు. క్షతగాత్రుడు జొన్న పవన్ కుమార్, చనిపోయిన శ్రీసాయి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కేసుకు సంబంధించి జొన్న పవన్ తెలిపిన వివరాల ప్రకారం అసలు విషయం బయటి ప్రపంచానికి తెలిసింది. జాస్మిన్, శ్రీసాయి ప్రేమించుకున్నారని, ఈ నేపథ్యంలో 2016, జులై 18న శ్రీసాయికి జాస్మిన్ ఫోన్ చేసి తనకు ఇంట్లో ఇష్టంలేని పెళ్లి చేస్తున్నారని చెప్పటంతో శ్రీసాయి, తన స్నేహితుడు పవన్‌ను తీసుకుని జాస్మిన్ ఇంటికి వెళ్లారు. ఇది గమనించిన నిందితుడు గౌస్, శ్రీసాయి, పవన్‌లు వెళ్లిపోయిన తరువాత జాస్మిన్‌ను కొట్టి, అసభ్య పదజాలంతో దూషించాడు. దీంతో బతకడం అనవసరం అని నిర్ణయం తీసుకున్న జాస్మిన్, శ్రీసాయికి ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తెలిపింది. తన ప్రియురాలిని కాపాడటానికి జాస్మిన్ ఇంటికి శ్రీసాయి, అతని స్నేహితుడు పవన్ వెళ్లారు. అప్పటికే జాస్మిన్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడంతో ఆమెను కాపాడే ప్రయత్నంలో భాగంగా 108కు ఫోన్ చేశారు. జాస్మిన్ మృతదేహాన్ని క్రిందకు దించారు. ఇంతలో గౌస్ వచ్చి వీరిని ఇంట్లో బంధించి తీవ్రంగా కొట్టాడు. అంతటితో ఆగకుండా గ్రామస్తులను పోగు చేసి ఇద్దరిని చెట్టుకు కట్టేసి కొట్టటంతో శ్రీసాయి అక్కడే మరణించాడు. పోలీసులు రావటంతో పవన్‌ను ఆస్పత్రికి తరలించారు. శ్రీసాయి మృతికి సంబంధించి జాస్మిన్ సోదరుడు షాదుల్లా సహా మరికొంత మంది గ్రామస్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని దర్యాప్తు అధికారి సీఐ పెంచలరెడ్డి కేసు నమోదు చేశారు.

ప్రవచనాల ముసుగులో రాసలీలలా?

మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవాని

విశాలాంధ్ర - విజయవాడ(చిట్టినగర్): పైకి ప్రవచనాలు, లోపల రాసలీలలా..? అని మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మెత్స దుర్గాభవాని ప్రశ్నిస్తూ 16 ఏళ్ల మైనర్ బాలిక పై లైంగిక వేధింపులకు పాల్పడిన పరిపూర్ణానంద సరస్వతి స్వామీజీని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐడబ్ల్యూ, ఐద్వా, పీఓడబ్ల్యూ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం లెనిన్ సెంటర్లో మహిళా సమైఖ్య నగర కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ అధ్యక్షతన స్వామీజీని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాభవాని మాట్లాడుతూ ఆధ్యాత్మిక ప్రవచనాలు అంటూ నమ్మబలికి, దైవత్వాన్ని అపాదించుకుని, భక్తి ముసుగులో వంచన చేస్తూ మైనర్ బాలికలపై అఘాయిత్యానికి పాల్పడుతున్న స్వామీజీ పైచట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలన్నారు. సమాజంలో ధర్మాన్ని,న్యాయాన్ని, పరిరక్షించేవారుగా మేమున్నామంటూ దైవత్వాన్ని అంటగట్టుకుని, సన్యాసులమంటూ నమ్మించి, సూక్తులు బోధిస్తూ, చీకటిమాటున ఇటువంటి లైంగిక కార్యకలాపాలకు పాల్పడే దొంగ స్వామీజీల వలన అనేకమంది యువతులు మోసపోతున్నారన్నారు. జరిగిన అఘాయిత్యం కూడా చెప్పుకోలేని స్థితిలో, విషయం బయటకు వస్తే తమ ప్రాణాలకే ముప్పు అనే భయంతో, ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని జీవితాన్ని గడుపుతున్న ఘటనలు కోకొల్లలున్నాయన్నారు. గతంలో ఇదే స్వామీజీపై ఇదే రకమైన ఆరోపణలు వచ్చాయని, అప్పుడు చట్టపరంగా సరైన శిక్ష పడి వుంటే ఈరోజు ఈ ఘటన పునరావృతమయ్యేదికాదన్నారు.

స్వామీజీ ఆశ్రమంలోని లొసుగులను వెలికి తీయాలని, స్వామీజీని కఠినంగా శిక్షించాలని కోరుతూ విశాఖలో ధర్నా చేస్తున్న మహిళా కార్యకర్తలపై పోలీసులు, నేరస్తులను చూసినట్లు చూస్తూ ఇష్టం వచ్చినట్లు కొట్టడం చూస్తే వీరు రక్షక భటులా.? లేక కాకీ ముసుగులో ఉన్న వీధి రౌడీలా..? అనే అనుమానం కలుగుతుందన్నారు. పరిపూర్ణానంద స్వామికి, ఆశ్రమానికి, కాపు కాస్తున్నట్లు వుందని, పోలీస్ వ్యవస్థ పై నమ్మకం పోయే పరిస్థితి దాపురించిందని, ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని పరిపూర్ణ నంద స్వామిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, ఆమె జీవనానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఐద్వా రాష్ట్ర నాయకులు కె శ్రీదేవి మాట్లాడుతూ ఆశ్రమాలలో తల్లితండ్రులు లేని పిల్లలను రక్షిస్తారని చేర్పిస్తే, లైంగిక వేధింపులు చేస్తూ బాలికలను భక్షిస్తారా..? అని ప్రశ్నించారు. ఈ రకంగా లైంగిక వేధింపులకు పాల్పడటం దుర్మార్గమైన చర్యనీ, ప్రభుత్వం వెంటనే నిఘా పెట్టి, పర్యవేక్షణ చేసి నిందితుడిని శిక్షించాలనీ, బాలికలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. పీఓడబ్ల్యూ నాయకురాలు పి పద్మ మాట్లాడుతూ మైనర్ బాలికపై లైంగిక వేధింపులు చేసిన దొంగ బాబాపై నాన్‌బెయిలబుల్ కేసు పెట్టాలనీ, ఆశ్రమాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు తమ్మిన దుర్గా, దుర్గాసి రమణమ్మ, డి సీతారావమ్మ, జి రాహేలమ్మ, మూలి ఇందిరా, చింతాడ పార్వతి, అండమాని నాగమణి, జి పద్మ, బి శాంత, ఐద్వా నాయకులు స్వప్న, ఏఐవైఎఫ్ నాయకులు లాలూ మోహన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎం సాయి కుమార్, ఈ అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా నిలుస్తాం

సమస్యల పరిష్కారానికి ఉమ్మడి కార్యాచరణ
ముమ్మిడివరంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్

విశాలాంధ్రబ్యూరో-కాకినాడ: అన్నం పెట్టే రైతుల విషయంలో రాజకీయాలకు అతీతంగా జనసేన పార్టీ అండగా నిలుస్తుందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. గిట్టుబాటు ధర లేక కాయకష్టం చేసిన రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి లాంటి దళారులు అనాయాసంగా రైతులని దోచుకొని సంపాదిస్తున్నారని విమర్శించారు. 'అన్నం తినే ప్రతి ఒక్కరికీ రైతు బాధ తెలియాలి. ఉత్పత్తి కులాల వద్ద పెట్టుబడి లేకపోవడం వల్లే దళారులు శాసిస్తున్నారు. జనసేన పార్టీ పాలన పగ్గాలు చేపట్టాకా ఆ పెట్టుబడి ప్రభుత్వం ద్వారా అందిస్తాం' అని ఆయన అన్నారు. బుధవారం బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరంలో ఏర్పాటు చేసిన కార్మిక, కర్షక, వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులు, మేధావులతో పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. రైతులు, మత్స్యకారులతో పాటు వివిధ వర్గాల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ 'రైతు సమస్యల పరిష్కారానికి ఉమ్మడి కార్యచరణ అవసరం. కలసి వస్తామంటే అన్ని పార్టీల్లో ఉన్న రైతు సంఘాలతో చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం. మనలో అనైక్యత వల్లే దళారులు దోచుకుంటున్నారు. తుపాను వచ్చినప్పుడు వైసీపీ రైతుల పంటలకు మాత్రమే నష్టం వాటిల్లదు. ఒకప్పుడు రైస్ బౌల్ ఆఫ్ ఇండియాగా పిలుచుకునే గోదావరి జిల్లాలు నేడు చాలా ఇబ్బందులుపడుతున్నాయి. గోదావరి జిల్లాల్లో రైతుని రక్షించుకోలేకపోతే ఆ ప్రభావం మిగిలిన జిల్లాల మీద కూడా పడుతుంది. రైతుల పక్షాన రాజకీయాలకు అతీతంగా అండగా నిలిచేందుకు నేను సిద్ధం. పంట పండించిన రైతుకి మద్దతు ధర వస్తే రాష్ట్రం బాగుపడుతుంది. క్రాప్ హాలిడే ప్రకటించి నిరసన తెలుపుతున్నా అధికారులు తొంగి చూడడం లేదు. ఈ పరిస్థితులు మారాలి' అన్నారు. మత్స్యకార గ్రామాల్లోనూ పరిస్థితులు దారుణంగా ఉన్నాయని పవన్ ఆవేదన వ్యక్తపర్చారు. గ్రామాల్లో 40 శాతం ప్రజలకు ఇప్పటికీ తాగునీరు లేదన్నారు. 100 అడుగుల అంబేద్కర్ విగ్రహం పెడితే సరిపోదని, ఆయన రాజ్యాంగం ద్వారా సామాన్యులకు అందించిన హక్కులను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతు సంఘాల నాయకులు జీఆర్కే బాలకృష్ణ, ఉమామహేశ్వరరావు, లక్ష్మీనారాయణలు కోనసీమ రైతు కష్టాలను పవన్ ఎదుట ఏకరువుపెట్టారు. ఒకప్పుడు కోనసీమ రైతాంగం సుభిక్షంగా ఉండేవారనీ, పండిన పంటను దాచుకని ధర పలికినప్పుడు అమ్ముకునేవారని, ఇప్పుడు వదిలించుకోవాలని చూస్తున్నామన్నారు. సామాజికంగా గౌరవం కోసమే వ్యవసాయం చేయాల్సివస్తోందన్నారు. ద్వారంపూడి ఎమ్మెల్యేగా ఉంటే రైతుకి మద్దతు ధర దక్కదని, బియ్యం ఎగుమతిలో నేనే రారాజుని అని బాహాటంగా చెప్పుకుంటున్నాడని ఆరోపించారు. జనసేన ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా ఉంటుందని వారికి పవన్ భరోసా ఇచ్చారు. మత్స్యకారులు, గీత కార్మికులు తమ సమస్యల్ని పవన్‌కు తెలిపారు. మహిళలు కూడా పవన్ భేటీ అయ్యారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, బాలింతలు, గర్భిణులకు వేరుశెనగ చిక్కీలు ఇస్తున్నారని, ఇవి నాణ్యతగా లేవని, పాడైపోతున్నాయని చెప్పారు. స్థానికంగా ఉండే స్వయం సహాయక మహిళ సంఘాలకు ఈ చిక్కీలు తయారు చేసే బాధ్యత అప్పగిస్తే బాగుంటుందని తెలిపారు. ఉచితాలు బదులు ఉపాధి కల్పించే మార్గాలు చూపిస్తే రాష్ట్రం అప్పులు పాలు కాదని చెప్పారు. పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలతో పాటు ఇంటర్, డిగ్రీ కళాశాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, ఎప్పుడు ఆ భవనాలు కూలిపోతాయో తెలియక విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ చదువులు కొనసాగిస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. డ్వాక్రా సంఘాల్లో మహిళలు దాచుకున్న పొదుపు సొమ్ము గురించి ప్రశ్నిస్తే రకరకాల కారణాలు చెబుతున్నారని, కనీసం పొదుపు సొమ్ము మీద లెక్కలు చూపడానికి కూడా క్షేత్రస్థాయిలో సరైన వ్యవస్థ లేదని పవన్ దృష్టికి తెచ్చారు. అమ్మఒడి డబ్బులు తల్లుల ఖాతాల్లో వేస్తే పిల్లలకు నాణ్యమైన చదువు రాదని నిపుణులైన ఉపాధ్యాయులను నియమిస్తే పిల్లలకు మంచి చదువు వస్తుందని ఈ సందర్భంగా వీరమహిళలు తమ మనసులోని మాటను చెప్పారు. సమస్యలన్నీ సావధానంగా విన్న పవన్ కళ్యాణ్... జనసేన ప్రభుత్వం రాగానే ప్రాధాన్యతానుసారం పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఆర్టీసీలో కారుణ్య నియామకాల భర్తీ

విశాలాంధ్ర-విజయవాడ: ఆర్టీసీలో కారుణ్య నియామకాల కింద 294 మందికి (34 మంది జూనియర్ అసిస్టెంట్లు, 99 మంది ఆర్టీసీ కానిస్టేబుల్స్, 1 డ్రైవర్, 61 మంది కండక్టర్లు, 99 మంది అసిస్టెంట్ మెకానిక్‌లకు) ఉద్యోగా వకాశం కల్పించినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ ద్వారకా తిరుమలరావు తెలిపారు. బుధవారం విజయవాడ విద్యాధరపురంలోని ఏపీఎస్ ఆర్టీసీ ట్రాన్స్‌పోర్ట్ అకాడమీలో కారుణ్య నియామకం కింద ఎంపికైన 34 మంది జూనియర్ అసిస్టెంట్‌లకు శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొలుత జూనియర్ అసిస్టెంట్ లుగా ఎంపికైన 34 మంది అభ్యర్థులకు (20మంది స్త్రీలు, 14మంది పురుషులు) సంస్థలోకి స్వాగతం పలుకుతూ శుభాభినందనలు తెలిపారు. తమ భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దు కోవడంతో పాటు సంస్థ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలని ఎండీ ఆకాంక్షిం చారు. శిక్షణ తరగతులలో అన్ని విషయాలు ఆకళింపు చేసుకుని శ్రద్ధగా నేర్చుకోవాలని సూచించారు. శిక్షణా కాలంలో స్టైఫండ్ చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు 3 నెలలపాటు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మిన్) కేఎస్ బ్రహ్మానంద రెడ్డి, అకాడమీ ప్రిన్సిపాల్ డి.సామ్రాజ్యం, ట్రైనింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి , చీఫ్ మెడికల్ ఆఫీసర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై నిర్విరామ పోరు

పార్టీ శ్రేణులకు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల పిలుపు

విశాలాంధ్ర -తణుకు: మతతత్వ, కార్పొరేట్ విధానాలతో దేశంలో అరాచక పాలన సాగిస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వానికి చరమ గీతం పాడాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా రెండు రోజుల రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతులను బుధవారం తణుకు వంక సత్య నారాయణ సురాజ్య భవన్‌లో ముప్పాళ్ల నాగేశ్వరరావు ప్రారంభించారు. శిక్షణ తరగతులు ప్రారంభ సభకు సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అధ్యక్షత వహించారు. తొలుత సీపీఐ పతాకాన్ని రాష్ట్ర సమితి సభ్యుడు కలిశెట్టి వెంకట్రావు ఆవిష్కరించారు. తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు స్వాగతం పలికారు. ముప్పాళ మాట్లాడుతూ ప్రధాని మోడీ అధికారం చేపట్టిన నాటి నుంచి లక్షల కోట్ల విలువ చేసే ప్రభుత్వ రంగ సంస్థలను తన అనుంగ మిత్రులైన అదానీ, అంబానీలకు కారు చౌకగా కట్టబెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని రాక్షస పాలన కొనసాగుతోందన్నారు. పశ్చిమగోదావరి జిల్లా సమగ్రాభివృద్ధి, పార్టీ, ప్రజా సంఘాల విస్తరణ కోసం పేద వర్గాల లబ్ధికి సీపీఐ కార్యకర్తలు నిర్విరామంగా పోరాటాలు చేయాలన్నారు. రాజకీయ, సైద్ధాంతిక, శిక్షణా తరగతులలో పార్టీ శ్రేణులు చైతన్యవంతులై కార్యోన్ముఖులు కావాలన్నారు. అధికారమే పరమావిధి కాకుండా ప్రజా సమస్యలే ఎజెండాగా సీపీఐ పనిచేస్తుందన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తొలి నుంచి సీపీఐకి కంచుకోట అని పార్టీకి గతవైభవం తీసుకువచ్చే విధంగా సీపీఐ శ్రేణులు పనిచేయాలన్నారు. కోనాల భీమారావు మాట్లాడుతూ భవిష్యత్తు పోరాటాలకునాంది పలకడానికి ఈ శిక్షణా తరగతులు ఉపయోగపడతాయన్నారు. పార్టీ శ్రేణులు ఈ శిక్షణ తరగతులను సద్వినియోగపరచుకోవాలని సూచించారు.

తొలిరోజు శిక్షణా తరగతులలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చలసాని రామారావు భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర-మహోజ్వల ఘట్టాలు అనే అంశంపై బోధించారు. మధ్యాహ్నం మార్క్సిస్టు తత్వ శాస్త్రం-మూలసూత్రాలు అనే అంశంపై చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు సీహెచ్ రాజబాబు బోధించారు. సాయంత్రం ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి రాజకీయ అర్థశాస్త్రం మూల సూత్రాలు అనే అంశంపై బోధించారు. తొలుత ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఆలపించిన విప్లవ గేయాలు ఆకట్టుకున్నాయి.

స్వచ్ఛభారత్ కార్మికుల జీతాల కోసం

26 నుంచి దశలవారీ ఆందోళన

ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగసుబ్బారెడ్డి

విశాలాంధ్ర-విజయవాడ: స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 15 నెలల జీతాలను వెంటనే విడుదల చేయాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు విడుదల చేసిన జీవో నంబరు 680 ప్రకారం రూ.10 వేల జీతం వెంటనే అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. నాగసుబ్బారెడ్డి, స్వచ్ఛభారత్ కార్మికుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జోశ్యభట్ల సత్యనారాయణ భవన్‌లో జరిగిన స్వచ్ఛభారత్ కార్మికుల రాష్ట్ర సమితి సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్‌లో భాగంగా ఏపీలో గ్రామీణ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని, ప్రజల ఆరోగ్య రక్షణలో భాగంగా పని చేస్తూ సేకరించిన చెత్తను సంపద సృష్టి కేంద్రాలకు తరలిస్తున్నారని తెలిపారు. అక్కడ ఎరువులు తయారు చేసి రైతులకు విక్రయించి, అందులో వచ్చిన సంపాదన గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఖర్చు చేయాలని ఉన్నత లక్ష్యంతో ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా గ్రామ పంచాయతీల్లో పని చేసేందుకు గ్రీన్ అంబాసిడర్స్ పేరుతో చేర్చుకున్నారని అన్నారు. వారికి నెలకు రూ.6 వేల జీతం ఇచ్చేవారన్నారు. అయితే, స్వచ్ఛభారత్ కార్మికుల ఆందోళన ఫలితంగా సీఎం జగన్ క్లాత్ మిత్రులుగా మార్పు చేసి, 680 జీవో విడుదల చేసి రూ.10 వేల జీతం ఇస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ జీవో ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు. రూ.6 వేల జీతం 15 నెలలుగా ఇవ్వలేదన్నారు. కార్మికులు అనేక రూపాలలో ఆందోళన చేసిన ఫలితంగా 15వ ఫైనాన్స్ నిధులను సర్దుబాటు చేస్తామని రాష్ట్ర పంచాయితీరాజ్ కమిషనర్, మంత్రి ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ కింది స్థాయిలో ఉన్న పంచాయతీ అధికారులు, కార్యదర్శులు అమలు చేయడంలో విఫలమవుతున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం వారికి ఇవ్వవలసిన 15 నెలల జీతం గురించి చర్యలు తీసుకోవడం లేదన్నారు. విధి నిర్వహణలో వారికి రక్షణ పరికరాలు ఇవ్వకపోవడంతో కార్మికులు గాయాలపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తింపు కార్డులు, యూనిఫాం ఇస్తామని, పని భద్రత కల్పిస్తామంటూ ఇచ్చిన హామీలు హామీలుగానే మిగిలిపోతున్నాయని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న 15 నెలల జీతాలను వెంటనే ఇవ్వాలని, ప్రభుత్వం ఇచ్చిన 680 జీవో ప్రకారం రూ.10 వేల జీతం అమలు చేయాలని తదితర సమస్యలపై స్వచ్ఛభారత్ కార్మికులు దశలవారీ ఆందోళనకు సన్నద్ధ మయ్యారని నాయకులు వివరించారు. అందులో భాగంగా జూన్ 26న రాష్ట్రవ్యాప్తంగా ఎండీఓ ఆఫీసుల ఎదుట ఆందోళనలు, జులై 3 నుంచి ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు, జులై 10న అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే విజయవాడ నగరంలో ఆందోళనకు సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్ నాయకులు సిహెచ్ పుల్లారావు, శ్రీనివాసులు, బాలిరెడ్డి, అప్పారావు, ఆనందరావు, అన్నదురై, బుజ్జి, శేఖర్ బాబు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు మహాసభలకు ఇండ్ల రామసుబ్బారెడ్డి

విశాలాంధ్ర-విజయవాడ: ఉత్తర అమెరికాలో జరిగే తెలుగు సంఘాల సమావేశాలకు విజయవాడకు చెందిన ప్రముఖ మానసిక వైద్యులు, రచయిత డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డికి ఆహ్వానం అందింది. జులై 1న డల్లాస్‌లో జరిగే నార్త్ అమెరికా తెలుగు అసోసియేషన్ (నాటా) మహాసభల్లో డాక్టర్ ఇండ్ల అతిథిగా పాల్గొని 'లవ్, లైఫ్ అండ్ హేపీనెస్' అనే అంశం పై ప్రసంగించనున్నారు. అలా జులై8న ఫిలదెల్ఫియాలో జరిగే తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) మహాసభలో పాల్గొని సిరివెన్నల సీతారామశాస్త్రి మనసు పాటలపై విశ్లేషణాత్మక ప్రసంగం చేయనున్నారు. సిరివెన్నెల సమగ్ర సాహిత్యం పుస్తకాలను ఈ సందర్భంగా ఆవిష్కరించనున్నారు. నాటా, తానా రెండు తెలుగు సంఘాల సమావేశాల్లో అతిథిగా పాల్గొనబోతున్న డాక్టర్ ఇండ్లను అనేక మంది వైద్యులు, పుర ప్రముఖులు ఈ సందర్భంగా అభినందించారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే అరాచకాలు: గిడుగు రుద్రరాజు

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని, అరాచక శక్తులు ఏలుతున్నాయని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు తీవ్రంగా ధ్వజమెత్తారు. ఆంధ్రరత్న భవన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. రేపల్లెలో జరిగిన బాలుడి దహన సంఘటనే దీనికి ఉదాహరణ అని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి రుద్రరాజుతో పాటు ఏఐసీసీ కార్యదర్శి మయప్పన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి తదితర నాయకులు తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. పార్టీ అధిష్టానంతో మాట్లాడి ఆ కుటుంబానికి తగిన సాయం చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 9 కోట్ల మంది యువతకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ద్రోహం ద్రోహం చేసిందని ధ్వజమెత్తారు. జులై 10, 11, 12 తేదీల్లో బెంగళూరులో యువజన కాంగ్రెస్ సదస్సు జరుగుతుందని, అందులో యువత భవిష్యత్‌కు చెందిన ప్రణాళికలు రూపొందిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి క్రిష్టోఫర్ తిలక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు జంగా గౌతమ్, సుంకర పద్మశ్రీ, రాకేష్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్కరాజు రామారావు పాల్గొన్నారు.

రెండవ రోజూ పోలవరం నిర్వాసితుల మహా పాదయాత్ర

విశాలాంధ్ర-విజయవాడ: పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం అధ్వర్యంలో చేపట్టిన పోలవరం నిర్వాసితుల మహా పాదయాత్ర బుధవారం రెండవ రోజూ కొనసాగింది. కూనవరం మండలంలోకి ప్రవేశించిన ఈ పాదయాత్ర సుమారు 20 కిలోమీటర్ల మేర కొనసాగింది.ఈ సందర్భంగా కూళ్లపాడులో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విలేకరులతో మాట్లాడారు. పోలవరం నిర్మాణం కంటే ముందే నిర్వాసితులకు పునరావాసం, పరిహారం పూర్తిగా అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. నిర్వాసితులకు ఇచ్చిన పునరావాస కాలనీలు కూడా నీట మునుగుతున్నాయంటే ప్రభుత్వాలు వారిని ఎంత మోసం చేస్తున్నాయో అర్థమవుతోందని విమర్శించారు. రైతులకు, ఆదివాసీలకు న్యాయం జరిగేందుకు, వారి న్యాయమైన కోర్కెలను అంగీకరించాలని డిమాండ్ చేశారు. జులై 4న పాదయాత్ర ముగింపు సందర్భంగా జరిగే ధర్నాలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వైసీపీ పోలవరం మండల అధ్యక్షులు అలూరి కోటయ్య ఈ పాదయాత్రలో శ్రీనివాసరావును కలిసి పోరాటానికి సంఘీభావం తెలిపారు.

దళిత భరోసా యాత్రపై నిర్బంధం

రాజమహేంద్రవరం అంబేద్కర్ విగ్రహం ముందు నేతల ధర్నా

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం: గోకవరం మండలం తిరుమల పాలెంలో అర్ధరాత్రి విద్యుత్ సరఫరా నిలిపివేసి దళితవాడపై దాడి చేసిన అగ్రవర్ణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ ఘటనపై ఉన్నత స్థాయి న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ వామపక్ష పార్టీలు, డీహెచ్‌పీఎస్, కేవీపీఎస్ దళిత సంఘాల అధ్వర్యంలో బుధవారం జరపతలపెట్టిన దళిత భరోసా యాత్రను పోలీసులు అడ్డుకున్నారు. అంతకుముందు వామపక్ష, దళిత నేతలు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కొద్దిసేపు నిరసన చేపట్టారు. అనంతరం పార్టీ ప్రజాసంఘాల శ్రేణులు తిరుమల పాలెం బయలుదేరడానికి సన్నద్ధం అవుతుండగా త్రీ టౌన్ సీఐ మధుబాబు అధ్వర్యంలో పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు, వామపక్ష నాయకులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. జోన్ డీఎస్పీ వెంకటేశ్వరరావుతో ఫోన్‌లో మాట్లాడి కొద్దిమందికైనా అనుమతి ఇవ్వాలని కోరగా ఆయన ఇచ్చేది లేదని చెప్పారు. అనంతరం పోలీసులు ఆందోళన చేస్తున్న వామపక్ష, దళిత నాయకులను అరెస్ట్ చేసి త్రీ టౌన్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు తాటిపాక మధు, టి.అరుణ్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కోండ్రపు రాంబాబు, సీపీఐ, సీపీఎం నగర కార్యదర్శులు వి.కొండలరావు, బి.పవన్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రాంబాబు, సీఐటీయూ జిల్లా నాయకులు పూర్ణిమ రాజు ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కరవది సుబ్బారావు మాట్లాడుతూ తిరుమల పాలెం ఘటన చాలా హేయమైనదని, ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని అన్నారు. దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనగా 22న గురువారం విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం జరగనుందని, ఈ సమావేశంలో భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు. వామపక్ష నాయకులు తాటిపాక మధు. టి.అరుణ్ మాట్లాడుతూ పోలీసుల వ్యవహార శైలి చూస్తుంటే అసలు మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. తిరుమల పాలెంలో జరిగిన ఘటనలో పోలీసుల నిర్లక్ష్య వైఖరి కనిపిస్తోందని విమర్శించారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి న్యాయ విచారణ చేయించాలని, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ స్పందించి గ్రామంలో శాంతి కమిటీ వేసి, సాంఘిక బహిష్కరణ లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. బాధితులపై కేసు నమోదు చేశారుగానీ, ఇప్పటివరకు దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయలేదని విమర్శించారు. అరెస్టయిన వారికి దళిత నేతలు అజ్జరపు వాసు, బాలచందర్ మద్దతు పలికారు. ఈ కార్యక్రమానికి దళిత హక్కుల పోరాట సమితి కాకినాడ జిల్లా గౌరవాధ్యక్షులు తోకల ప్రసాద్, దళిత సంఘాల నాయకులు కోరుకొండ చిరంజీవి, తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, ధార యేసు రత్నం, మంత్రి బాబ్జి, సానాబత్తుల జయరాజు, వామపక్ష నాయకులు సప్ప రమణ రాజు లావ తదితరులు నాయకత్వం వహించారు.

ప్రభుత్వానికి చెడ్డపేరు రాకూడదనే హైదరాబాద్‌కు వెళ్తున్నా

విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ



విశాలాంధ్రబ్యూరో-విశాఖపట్నం: అధికారంలో ఎవరున్నా హత్యలు, కిడ్నాప్‌లు, నేరాలు జరగడం సాధారణమేనని, కావాలనే కొంతమంది వైసీపీ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. బుధవారం మధ్యాహ్నం లెసన్స్ బై కాలనీలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ మాట్లాడారు. తన కుటుంబ సభ్యుల కిడ్నాప్ ఎపిసోడ్ పై సీబీఐ విచారణ జరిపించాలని ఎంపీ డిమాండ్ చేశారు. సీబీఐ దర్యాప్తు ద్వారా కిడ్నాపర్లు తన ఇంట్లో ప్రవేశించిన నాటి నుండి బయటకు వెళ్లే వరకూ అన్ని బయటి కి వస్తాయన్నారు. ఎంపీ రఘురామకృష్ణ ఇష్టం వచ్చినట్లు ఢిల్లీ నుంచి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎంపీ కొడుకుని, భార్యని 50 గంటల బంధించి, హింసిస్తే దీన్ని కూడా రాజకీయం చేస్తున్నారన్నారు. కిడ్నాప్ కేసులో అరెస్ట్ అయిన హేమంత్ మీద 13 కేసులు, రాజేష్ మీద 45 కేసులు ఉన్నాయని తెలిపారు. హేమంత్‌తో తమకు ఎలాంటి లావాదేవీలు లేవని, కేవలం డబ్బుల కోసం ఇదంతా చేశారని చెప్పారు. అనుమానం ఉంటే ఐదేళ్ల తన కాల్ డేటాను చెక్ చేసుకోవాలన్నారు. అందరూ కోరుతున్నారు కాబట్టి ఈ ఘటనపై సీబీఐ లేదా ఎన్ఐఏ విచారణ జరిపించాలని తానే స్వయంగా కోరుతున్నట్లు తెలిపారు. తానెప్పుడూ విశాఖపట్నంలో వ్యాపారా లకు అనుకూల పరిస్థితులు లేవని చెప్పలేదన్నారు. తాను రాజకీయాల్లో ఉండడంతో ప్రతిదీ వక్రీక రిస్తున్నారని, తెలంగాణలో వ్యాపారం చేయాలనే హైదరాబాద్‌కు వెళ్లాలన్న నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న ప్రాజెక్టుని పూర్తి చేస్తామన్నారు. ఈ ఘటనలో ఏ పార్టీకి, ఎవరికి, ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కేవలం డబ్బుల కోసమే ఇదంతా చేశారని ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ వెల్లడించారు. ఎర్ర గంగిరెడ్డి తో తాను వెయ్యి కోట్లు రూపాయలు లావా దేవీలు చేశానంటున్నారని, నా ఆస్తి మొత్తం కూడా అంత ఉండదని ఎంవీవీ తెలిపారు. వ్యాపా రం విషయంలో నేను హైదరాబాద్‌కి వెళ్లిపోతానని , ఇందుకు కారణం మీడియానే ఆయన ఆరో పించారు. గతంలో ఎస్పీతో ఒక భూతగాదా సమయంలోనే చెప్పానని, ఇప్పుడు అదే చెప్తున్నానని ఎంపీ తెలిపారు. వ్యాపార పరంగా నా పై ఒక్క కేసు కూడా లేదని, ఏదో రకంగా బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మనస్తాపం తో ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకూడదనే హైదరాబాద్‌కి వెళుతున్నానని తెలిపారు. నేను విశాఖ వదిలి పోవాలని జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ మాట్లాడటంపై ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు మాట్లాడటం కూడా హాస్యాస్పదం అని, అతని పాలన లో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయన్నారు. పవన్ కల్యాణ్ చక్కగా మాట్లాడారని, తప్పు చేసిన వారిని ఎన్ కౌంటర్ చేసేయాలని అన్నారు. ఇప్పటి వరకు 100 నిర్మాణాలు చేశానని, ఎక్కడా చెడ్డ పేరు రాలేదన్నారు. బీజేపీ నేత విష్ణు కుమార్‌రాజు నా పై ప్రెస్ మీట్ పెట్టి, మరలా నా ఆఫీసు కి పరామర్శ కి వస్తాను అని కబురు పంపారన్నారు. కిడ్నాప్‌లో కుట్రకోణం దాగివుందని, ఎంపీ చెప్పింది సినిమా కథలా వుందని ఆయన అన్నారన్నారు. అయితే ఈ కిడ్నాప్ ఘటన నాకు కూడా సినిమా ట్విస్ట్ లానే అనిపించిందని సత్యనారాయణ ఆవేదనతో తెలిపారు.

ఇంజినీరింగ్ కళాశాలల్లో డొనేషన్లను అరికట్టాలి

రాష్ట్ర ఉన్నత విద్యా మండలికి ఏఐఎస్ఎఫ్ వినతి

విశాలాంధ్ర- విజయవాడ: ఇంజినీరింగ్ కళాశాలలో డొనేషన్లను అరికట్టాలని, అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సమితి నాయకులు బుధవారం ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ నజీర్ అహ్మద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశానికి రాష్ట్ర ప్రభు త్వం ఎటువంటి నోటిఫికేషన్లు విడుదల చేయకపోయినా ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల్లో మాత్రం ముందస్తుగా అక్రమంగా అడ్మిషన్లు చేపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే అధికంగా డొనేషన్ రూపంలో వసూలు చేస్తున్నప్పటికీ ఉన్నత విద్యాశాఖ అధికారులు వాటిని అరికట్టడంలో విఫలమయ్యారన్నారు. పేద,బడుగు, బలహీన వర్గ విద్యార్థులు లక్షలాది రూపాయలు డొనేషన్లు కట్టలేక ఇంజినీరింగ్ విద్యకి దూరం అవుతున్నారని చెప్పారు. కొన్ని కళాశాలల్లో కన్వీనర్ కోటా సీట్లకు జేఈఈ మెయిన్స్ లో ర్యాంకులు పొందిన వారిని చేర్చుకొంటున్నారని, వారు ఐఐటీ, ఎన్ఐటీ లాంటి విద్యాసంస్థల్లో చేరిన తర్వాత కన్వీనర్ సీట్లను మేనేజ్‌మెంట్ కోటా సీట్లుగా మార్చుకుంటున్నారన్నారు. తక్షణమే అటువంటి కళాశాలలపై ఆకస్మిక తనిఖీలు చేసి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. తగిన చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధనుంజయ, నాయకులు ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

అన్న భాగ్యానికి మోదీ మోకాలు అడ్డు

జనాకర్షక రాజకీయాలలో ఎన్నికలలో విజయం సాధిచడమే అధికారం కోసం ప్రయత్నించే అన్ని పార్టీల వ్యూహం. అందువల్ల ఉపాధి కల్పించడానికి ఏ ప్రయత్నమూ చేయని రాజకీయ పార్టీలు ఉచితాల మీద దృష్టి సారిస్తున్నాయి. కర్నాటకలో ఇటీవల శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అయిదు ప్రధానమైన హామీలు ఇచ్చింది. అందులో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబంలో ప్రతి ఒక్కరికీ నెలకు పది కిలోల చొప్పున ఆహార ధాన్యాలు అందజేస్తామని కాంగ్రెస్ వాగ్దానం చేసింది. ప్రధానమంత్రి మోదీ ఈ ఉచితాలను "రేవడీ" లని ఎంత ఎద్దేవా చేసినా చివరకు ఆయన చేస్తున్నదీ జనాకర్షక పథకాల ద్వారా ఓట్లు దండుకోవడమే. కానీ మోదీ ప్రత్యేకత ఏమిటంటే తాను అమలు చేసే ఉచితాల పథకాలు రేవడీ ల కిందకు రావు కాని ఇతర పార్టీలు, ముఖ్యంగా బీజేపీని వ్యతిరేకించే పార్టీలు పేదలను ఆదుకోవడానికి ఏ ఉచిత పథకమైనా ప్రతిపాదిస్తే దాన్ని సర్వ శక్తులూ ఒడ్డి అడ్డుకుంటారు. కర్నాటక ప్రభుత్వం ప్రకటించిన అన్న భాగ్య పథకం అమలు కాకుండా చూడడానికి కర్నాటకకు భారత ఆహార సంస్థ నుంచి ధాన్యం విక్రయించకూడదని నిర్ణయించారు. మన ఆహార ధాన్యాల గిడ్డంగులన్నీ ధాన్యపు రాశులతో పొంగి పోతున్నాయి. ఎలకలు, చిలకలు ఆ ధాన్యం తినిపోతాయి. అయినా సరే అవసరమైన వారికి ఆ ధాన్యం పంచడానికి ప్రభుత్వానికి మన సొప్పదు. మోదీ ప్రభుత్వానికి అసలే నచ్చదు. అందుకే కర్నాటకలో ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రతిపాదించిన అన్న భాగ్య పథకం అమలు కాకుండా మోదీ ప్రభుత్వం మోకాలు అడ్డుతోంది. కేంద్రం గిడ్డంగుల్లో మూలుగుతున్న ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు అమ్మడానికైనా సిద్ధమే కాని ఇతర పార్టీలు అధికారంలో ఉన్న చోట ధాన్యం సరఫరా చేయడానికి ససేమిరా అంటోంది మోదీ ప్రభుత్వం. సిద్ధ రామయ్య నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జులై ఒకటో తేదీ నుంచి ఈ పథకం అమలు చేయాలని సంకల్పించింది. ఈ సంకల్పం నెరవేరకూడదన్నది మోదీ కుతంత్రం. కరోనా కాటేసినప్పటి నుంచి మోదీ ప్రభుత్వం కుటుంబంలోని ప్రతి సభ్యుడికి అయిదేసి కిలోల చొప్పున ఆధార ధాన్యాలు సరఫరా చేస్తూనే ఉంది. ఈ పథకాన్ని నిలిపి వేయాలని అనేక సార్లు మోదీ ప్రభుత్వం ప్రయత్నించింది. కానీ ఏదో ఓ రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరుగుతుంటాయి కనక ఈ ఉచిత ధాన్యం పథకం నిలిపి వేస్తే జనం నుంచి ఆగ్రహం ఎదుర్కోవలసి వస్తుంది కనక కొనసాగిస్తూనే ఉన్నారు. ఇలాంటి పథకమే ఇతర రాజకీయ పార్టీల వారు అనుసరిస్తే బీజేపీకి అభ్యంతరం ఎందుకో అంతుబట్టదు. ఏ రాష్ట్రం ఉచిత పథకాన్ని అమలు చేద్దామని చూసినా ఇదే తంతు. ఢిల్లీలో కేజ్రీవాల్ సర్కారు ఇళ్లదగ్గరకే జనానికి ఆహార ధాన్యాలు సరఫరా చేయాలనుకున్నప్పుడు ఇలాగే అడ్డు తగిలారు. అన్న మాట నిలబెట్టుకోవడానికి అవసరమైన ధాన్యం ఎలా సేకరించాలా అని కర్నాటక ప్రభుత్వం ఆలోచిస్తోంది. మోదీని వ్యతిరేకించే ఆమ్ ఆద్మీ పార్టీ లాంటివి కర్నాటక ప్రభుత్వానికి కావలసిన ధాన్యం సరఫరా చేయడానికి సిద్ధపడ్తున్నాయి. జాతీయ స్థాయి సహకార సంస్థల నుంచి కూడా ధాన్యం సేకరించాలని సిద్ధ రామయ్య ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

అన్న భాగ్య పథకం కింద సిద్ధరామయ్య ప్రభుత్వం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి ఇప్పుడు ఉచితంగా ఇస్తున్న అయిదు కిలోల ధాన్యాన్ని పది కిలోలకు పెంచాలని అనుకుంది. అప్పుడు నెలకు ప్రతి నిరుపేదకు పది కిలోల ధాన్యం అందించినట్టు అవుతుంది. ఈ పథకం అమలు చేయడానికి కర్నాటక ప్రభుత్వం నెలకు రూ. 840 కోట్లు ఖర్చు పెట్టాల్సి వస్తుంది. అంటే ప్రతి ఏటా రూ. 10,092 కోట్లు ప్రభుత్వ ఖజానా నుంచి భరించాలి. ఈ పథకం అమలు చేయడానికి 2.28 లక్షల టన్నుల ధాన్యం అవసరం. అది సరఫరా చేయడానికే మోదీ ప్రభుత్వ పనుపున భారత ఆహార సంస్థ నిరాకరిస్తోంది. మొదట సరఫరా చేయడానికి అంగీకరించినా తరవాత మాట తప్పారు. అప్పటి నుంచి సిద్ధ రామయ్య ప్రభుత్వం ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం సేకరించడానికి ప్రయత్నిస్తోంది. పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం తమ దగ్గర ధాన్యం మిగులు ఉంటుంది కనక సరఫరా చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేసింది. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం 1.5 లక్షల టన్నుల ధాన్యం సరఫరా చేస్తానంటోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరాకరించింది. బియ్యం ఇవ్వడం సాధ్యం కాకపోతే జొన్నలో, రాగులో రెండు కిలోలు ఇవ్వాలని కూడా కర్నాటక ప్రభుత్వం ఆలోచిస్తోంది. అయినా ఇప్పుడిస్తున్న అయిదు కిలోల బియ్యానికి తోడు మరో మూడు కిలోలు ఇవ్వవలసి వస్తుంది. విచిత్రం ఏమిటంటే కేంద్రం ధాన్యం ఇవ్వడానికి నిరాకరించినందువల్ల కేంద్రానికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలకు దిగితే కేవలం కర్నాటక ప్రభుత్వ సంకల్పాన్ని ఎదిరించడానికే బీజేపీ కార్యకర్తలు వీధుల్లోకి వచ్చి నానా హడావుడీ చేశారు. పైగా కాంగ్రెస్ శుష్క వాగ్దానాలు చేస్తోందని బీజేపీ ఆక్షేపిస్తోంది. అడ్డుపడ్తున్నది తమ ప్రభుత్వమేనన్న ధ్యాస మాత్రం బీజేపీకి లేకపోవడం విచిత్రం. నిరసన ప్రదర్శనల్లో కర్నాటక మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్‌బొమ్మై, బీజేపీ ఎమ్మెల్యే ఆర్. అశోక్ కూడా పాల్గొన్నారంటే దీని వెనక ఎంత లోతైన రాజకీయం ఉందో అర్థం చేసుకోవచ్చు. జులై 11 నుంచి సిద్ధరామయ్య ప్రభుత్వం ఈ పథకం అమలు చేయాలనుకుంటే భారత ఆహార సంస్థ జూన్ పన్నెండు నుంచే ధాన్యం సరఫరా నిలిపి వేసింది. మోదీ సర్కారు మోకాలు అడ్డుతున్నందుకు కాంగ్రెస్ నిరసన తెలియజేస్తుంటే ఈ పథకం అమలును వాయిదా వేయడానికి కాంగ్రెస్ సాకు వెతుక్కుంటోందని బీజేపీ విమర్శిస్తోంది. ఒక్క రోజు వాయిదా వేసినా కోట్లాది రూపాయలు మిగులుతాయని దెప్పి పొడుస్తున్నారు. ఉచితంగా ధాన్యం అందించడానికి అయ్యే మొత్తం ఖర్చు పెట్టడానికి సిద్ధ రామయ్య ప్రభుత్వం ఎటూ సంసిద్ధంగానే ఉంది. ఇక్కడ డబ్బు సమస్య కాదు. కేంద్రం అడ్డు తగలడమే ప్రధాన అడ్డంకి. అన్న భాగ్య పథకం వాయిదా వేయడానికీ కాంగ్రెస్ అనవసరంగా మోదీని విమర్శిస్తోందని బీజేపీ వాదిస్తోంది. మోదీ ఇప్పటికే అయిదు కిలోల ఆహార ధాన్యం ఇస్తున్నారుగా దాన్ని మరో అయిదు కిలోలు పెంచడానికి బదులు పది కిలోలు పెంచొచ్చుగా అని మాజీ ముఖ్యమంత్రి బసవ రాజ్ బొమ్మై వితండ వాదానికి దిగుతున్నారు. అన్న భాగ్య పథకం వల్ల రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై భారం పెరుగుతుందని, మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడానికే బోలెడు డబ్బు ఖర్చు అవుతుందని బొమ్మై అంటున్నారు. చివరకు ప్రభుత్వ రవాణా సంస్థ డీసెల్ కూడా కొనలేని స్థితికి చేరుకుంటుందని బొమ్మై అంటున్నారు.

చికాగో మేయరుగా సోషలిస్టు విజయం

నిక్ ఫ్రెంచ్

అమెరికాలో చికాగో నగర మేయరుగా సోషలిస్టు బ్రాండన్ జాన్సన్ విజయంపొంది అధికార బాధ్యతలు చేపట్టారు. ఈ విజయం వామపక్షానికి ఉత్తేజం కలిగించింది. ప్రత్యర్థిగా ప్రజలకు బాగా తెలిసిన పెద్ద వాణిజ్యవేత్త డెమొక్రటిక్ పార్టీ తరఫున పోటీ చేశారు. జాన్సన్ తక్కువ మెజారిటీతో గెలుపొందారు. ప్రత్యర్థులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. జాన్సన్ ప్రతికూల రాజకీయ వ్యవస్థలో వామపక్ష వాదిగా నగరాభివృద్ధికి ప్రణాళికలు వేసుకుని అమలు జరపడంలో అనేక ప్రతికూలతలు ఎదురవుతాయి. అడ్డంకులు కల్పించినవారితో జాన్సన్ పోరాటం చేయవలసిన పరిస్థితి ఎదురవుతుంది. ఓడిపోయిన డెమొక్రాట్ పాల్ వల్లాస్‌పై నాలుగుపాయింట్ల మెజారిటీతో జాన్సన్ గెలిచారు. 1980లో వామపక్షవాది బెర్ని శాండర్స్‌కు కూడా ఇదేవిధంగా బర్లింగ్‌టన్ మేయరుగా గెలిచారు. అయితే ఇద్దరి గెలుపుమధ్య అనేక తేడాలున్నాయి. ప్రస్తుతం చికాగోలో వివిధ జాతుల ప్రజలు 2.75 మిలియన్లమంది నివసిస్తున్నారు. ఇది చాలా భిన్నమైన నగరం. విభిన్న అవకాశాలు, సవాళ్లు ఈ నగరంలో ఎదురవుతాయి. బర్లింగ్‌టన్‌లో 1980లలో 38వేలమంది నివసిస్తున్నారు. శాండర్సన్ విజయంతో పోల్చుకుంటే జాన్సన్ విజయం తప్పకుండా పెద్దదే.

ఆనాడు శాండర్సన్ బర్లింగ్‌టన్‌లో మేయరుగా తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. ఇప్పుడు జాన్సన్‌కూడా వ్యతిరేకతను ఎదుర్కోవలసి ఉంటుంది. ప్రతిపక్షాలు అన్నింటికీ అడ్డంకి కల్పిస్తాయి. శాండర్స్‌కు ఎదురైన కొన్ని గుణపాఠాలను జాన్సన్ తెలుసుకోవలసి ఉంది. చికాగోలో మాజీ మేయరు రహమ్ ఇమాన్యుయేల్ అన్ని క్లినిక్‌లను మూసివేయించారు. ఇప్పుడు జాన్సన్ మూసివేసిన క్లినిక్ లన్నింటినీ తెరిపిస్తానని మేలైన, అత్యవసర కేసులను కూడా తీసుకుని వైద్యచికిత్స అందించేలాగా చూస్తానని వాగ్దానం చేశారు. అంతేకాదు, 800 మిలియన్ డాలర్లమేర కొత్తగా సంపన్నులపై పన్నులు విధించి ఆ ఆదాయంతో ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వ స్కూళ్ల ఏర్పాటుకు, గృహ నిర్మాణాలకు, సామాజిక సేవలకు ఖర్చు చేస్తానని వాగ్దానం చేశారు. ఇందుకు అవసరమైన చట్టం చేయడానికి జాన్సన్ పూనుకోనన్నారు. అయితే శక్తిమంతమైన ప్రత్యర్థులు ఇందుకు అడ్డంకి కల్పించే అవకాశం ఎక్కువగా ఉంది.

చికాగో నగరమండలిలో కన్సర్వేటివ్ సభ్యులు ఎక్కువగా ఉన్నారు. అందువల్ల వీరినుండి గట్టివ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది. సభలో గొడవలు జరిగే అవకాశం కూడా లేకపోలేదు. చికాగో నగర మొదటి మేయరుగా నల్లజాతికి చెందిన వ్యక్తి పనిచేశారు. ఆనాడు ఆల్డర్‌మెన్ మేయరు తీసుకున్న చొరవలన్నింటినీ గట్టిగా వ్యతిరేకించారు. బర్లింగ్‌టన్‌లో గెలుపొందని శాండర్స్‌కూడా నగరమండలిలో తీవ్రపోరాటమే చేయవలసి వచ్చింది. ఆనాడు శాండర్సన్ కూడా సోషలిస్టు మేయరుగా తక్కువ మెజారిటీతో గెలుపొందారు. 1971లో మేయరుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డెమొక్రాట్ పక్వెట్ తమ వ్యాపార ప్రయోజనాలను పక్కనపెట్టారు. శాండర్స్ కూడా జాన్సన్ వలెనే ప్రగతిశీల కార్యక్రమాల ప్రచారంతో గెలుపొందారు. ఆస్తిపన్నులు తగ్గిస్తానని, పెద్ద వ్యాపారులపైన, సంపన్నులపైన పన్నులభారం మోపుతానని వాగ్దానం చేశారు. శాండర్స్ విజయం డెమొక్రటిక్ పార్టీని విస్మయానికి గురిచేసింది. డెమొక్రటిక్ పార్టీ చాలాకాలంగా బర్లింగ్‌టన్‌లో పరిపాలన చేసింది. శాండర్స్ ఒక్కసారి మాత్రమే మేయరుగా పనిచేయగలిగారు. 1981లో పదవీ బాధ్యతలు స్వీకరించేనాటికి నగరమండలిలో కేవలం ఇద్దరు మాత్రమే తనకు మద్దతిచ్చే సభ్యులున్నారని చెప్పారు. వారిలో ఒకరు సహచర సోషలిస్టు టెర్రి బౌరి సియర్స్, రెండవవ్యక్తి ఇండిపెండెంట్‌గా గెలుపొందిన సద్రైవైట్ అని శాండర్స్‌చెప్పారు. చికాగోలో జాన్సన్‌కి టీచర్స్ యూనియన్ సభ్యులు అండగా నిలిచారు. నగరమండలిలో కూడా ఆరుగురు డెమొక్రాటిక్, సోషలిస్టు ఆఫ్ అమెరికా సభ్యులు ఉన్నారు. వీరుకూడా జాన్సన్‌కు మద్దతిస్తారు.

బీజేపీ మణిపూర్‌లో ప్రయోగం చేస్తుందా?

ఆశిస్ బిస్వాస్

మణిపూర్‌లో పరిస్థితి ఏ మాత్రం చక్కబడలేదు. ఘర్షణలు, దాడులు, గృహ దహనాలు, అల్లర్లను అదుపుచేయలేక రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ సమీపంలోఉన్న మిజోరం ముఖ్యమంత్రి జొరమ తంగను సహాయ చేయమని అర్థించారు. మెయితీలు, కుకీలు, మిజోల మధ్య ఏర్పడిన సామాజిక విభజన మరింత ప్రగాఢమైంది. మణిపూర్‌లో మంటలురేగి దాదాపు 50రోజులైనా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అల్లర్లను అదుపు చేయడంలో విఫలమయ్యాయి. గత కొన్ని వారాలుగా ఆ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పడానికి ప్రధాని మోదీ, అమిత్ షా తీసుకుంటున్న నిర్ణయాలు, చొరవలు హింసాత్మక పరిస్థితులు చక్కబడకపోగా పాత వివాదాలన్నీ తిరిగి తలెత్తాయి. దీనితో పరిస్థితి మరింత దిగజారింది. హిందువులుగా పరిగణించి మెయితీలకు బీజేపీ,ఆర్ఎస్ఎస్‌లు అనుగుణంగా వ్యవహరించడమే తాజా పరిణామాలకు మూలమని రాష్ట్ర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మణిపూర్ మంటల్లో కాలిపోతుంటే మోదీ ఉక్రెయిన్‌లో శాంతి గురించి మాట్లాడుతున్నారని గిరిజన జాతులు మండిపడుతున్నాయి. మహిళలతో సహా నిరసన ప్రదర్శనలు జరిపారు. తమకు రక్షణ కల్పించాలని కుకీలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అంతేకాదు. ఢిల్లీ జంతర్‌మంతర్‌లో ధర్నా జరిపారు. గిరిజనులు, గిరిజనేతరులు కేంద్రం ఉద్దేశాలపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. మంటల్లో కాలిపోతున్న రాష్ట్రంలో దీర్ఘకాలిక లక్ష్యాలను గురించి బీజేపీ ప్రభుత్వం వ్యూహాలు పన్నుతున్నట్లున్నదని సందేహిస్తున్నారు.

మణిపూర్ సరిహద్దులుదాటి వెళ్లి నాగాలాండ్, మిజోరంలో తలదాచుకుంటున్నవారు, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నవారు ఎక్కువయ్యారు. వివిధ సాయుధగ్రూపులు విచ్చలవిడిగా హింసాకాండ జరుపుతున్నా బీజేపీ కేంద్ర నాయకులు ఆషామాషీగా పరిగణించి చర్యలు తీసుకుంటున్నారని భావిస్తున్నారు. అనేక రోజులుగా అల్లర్లు కొనసాగడానికి బీజేపీ ప్రభుత్వాలు ఆస్కారమిచ్చాయి. ఫలితంగా మణిపూర్‌లోనే గాకుండా చుట్టుపక్క రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వంపైన ప్రధాని మోదీపై వ్యతిరేకత బాగా పెరిగింది. కుకీలకు మైన్మార్ నుండి ఆయుధాల సరఫరాను ఆరికట్టేందుకు అక్కడి బాధ్యులతో మాట్లాడామని కేంద్ర ప్రభుత్వ అధికారులు చెపుతున్నారని స్థానిక మీడియా తెలియజేస్తోంది.

మణిపూర్‌లో ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడు కూడా మైన్మార్ నుండి సాయుధ గ్రూపులకు ఆయుధాలు సరఫరా అయ్యాయి. మెయితీలు, కుకీలలో సాయుధగ్రూపులు ఉన్నాయి. మరోవైపు తిరుగుబాటు జాతీయ యూనిటీ ప్రభుత్వం (ఎన్‌యుజి) మణిపూర్ వ్యవహారంలో జోక్యం చేసుకోవద్దని, ఆయుధాలు సరఫరా చేయవద్దని దేశంలోని సాయుధ గ్రూపులకు విజ్ఞప్తి చేయడం సానుకూలచర్య. అయితే సైనిక బారెక్‌ల నుండి దాదాపు నాలుగువేలకుపైగా ఆధునిక ఆయుధాలను మణిపూర్‌లో సాయుధగ్రూపులు ఎత్తుకెళ్లాయని వాటినే ప్రస్తుతం ఉపయోగిస్తున్నారని తెలుస్తోంది. అలాగే మరణాల సంఖ్య పెరుగుతోంది. అధికారిక అంచనా ప్రకారం 110 మంది ఇంతవరకు చనిపోయారు. అసోం రైఫిల్స్‌దళాలు, ఇతర యూనిట్లు పెట్రోలింగ్ పెంచాయి. అదనంగా సైనిక దళాలను నియమించారు. రాష్ట్ర, కేంద్ర, అధికారులు ఇంటింటికి తిరిగి సోదాలు జరిపి గణనీయంగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.

కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో బీజేపీపై విశ్వసనీయత గణనీయంగా దిగజారింది. ఈశాన్య రాష్ట్రాల్లో ప్రముఖ నాయకుడిగా ఎదిగిన అసోం ముఖ్యమంత్రి హిమంత్ విశ్వశర్మకు కేంద్రంలో బీజేపీ, అధికార యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తాయి. అయినప్పటికీ పరిస్థితులు అదుపులోకి రాకపోవడం ఏమిటనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడైనా మోదీ, అమిత్‌షాలు కలుగచేసుకుని సమస్యను పరిష్కరించే వారని, మణిపూర్‌లో మంటలు ఆర్పడానికి రెండు తెగల మధ్య తగాదాలు పరిష్కరించడానికి ఎందుకు శ్రద్ధపెట్టడంలేదని మణిపూర్ ప్రజలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఎవరితోను సంప్రదించకుండా 51మందితో శాంతి కమిటీని అమిత్ షా రెండురోజుల పర్యటన సందర్భంగా ఏర్పాటు చేశారు. అది అసలు పనిచేయడంలేదు. ఇప్పటికీ ఒక్కసారి కూడా సమావేశం కాలేదు. మెయితీలకే బీజేపీ ప్రభుత్వాలు సహకరిస్తున్నాయని కుకీలు, మిజోలు అనుమానిస్తున్నారు. జరుగుతున్న ఘటనలు ఇది నిజమేనని తెలియజేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కుకీలు తమకు ప్రత్యేక పాలనా ప్రాంతాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాయి. సాయుధగ్రూపులతో బీజేపీ చేసుకున్న త్రైపాక్షిక ఒప్పందంపై ప్రభుత్వం శ్రద్ధపెట్టలేదని కుకీలు, ఇతర గిరిజన తెగలు మండిపడుతున్నాయి. కేంద్రమంత్రి ఆర్‌కె రంజన్‌సింగ్ ఇంటిని సాయుధ గ్రూపులు దహనంచేసినా, భద్రతాదళాలు నిలువరించలేకపోయాయి. అనధికారిక అంచనా ప్రకారం మెయితీలు, కుకీలకు చెందిన 150 మందికి పైగా చనిపోయారు. మోదీ జోక్యం చేసుకొని సమస్యను పరిష్కారిస్తానని రెండు గ్రూపులవారు భావించారు. అది జరగకపోగా పరిస్థితులు మరింత దిగజారాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యావేత్తలు, న్యాయవాదులు, పౌరులు దాదాపు 550 మంది విడుదల చేసిన ప్రకటనలో బీజేపీ 'విచ్ఛిన్నకర రాజకీయాలు' అనుసరించడంతో గతంలో జరిగిన వివిధ జాతుల మధ్య జరిగిన ఘర్షణలు, పోరాటాలు తిరిగి తలెత్తాయని విమర్శించారు. ఇంత విధ్వంసం జరిగినా మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని వారు ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్రాలలో బీజేపీ ప్రభుత్వాలు 'విచ్ఛిన్నకర రాజకీయాలు' నడుపుతున్నందువల్లనే మణిపూర్ మంటల్లో చిక్కుకున్నదని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా మోదీ నోరువిప్పి మాట్లాడి సమస్య పరిష్కార బాధ్యత తీసుకోవాలని వారు తమ ప్రకటనలో కోరారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకత్వం మెయితీలకు అండగా నిలిచి వారి అవసరాలన్నీ తీరుస్తున్నాయని, తమను పట్టించుకోవడంలేదని కుకీలే కాదు, కేంద్ర విదేశీ వ్యవహారాల విదేశాంగ మంత్రి రాజ్‌కుమార్ రంజన్ సింగ్‌సైతం ఆరోపించారంటే బీజేపీ ఎలాంటి విధ్వంసకర విధానాలు అనుసరిస్తున్నాయనేది స్పష్టమవుతోంది.

బీసీల ఐక్యతకు ముమ్మర యత్నాలు

శిరందాసు నాగార్జున

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పార్టీల్లో కదలిక వచ్చినట్లే బీసీ వర్గాల్లో కూడా చైతన్యం మొదలైంది. ఎన్నికలొస్తే రాజకీయ పార్టీలు బీసీల జపం చేయడం అలవాటైపోయింది. కులవృత్తులు చేసుకునే జనసమూహమే బీసీ వర్గాలై నందున జనాభాలో వారు అత్యధికంగా అంటే 50 శాతానికి పైగా ఉంటారు. బీసీలను అనాదిగా ఓటు బ్యాంకుగా చూడటమే ప్రాంతీయ పార్టీలకు అలవాటై పోయింది. దానికి తోడు శాసనసభ, లోకసభలలో ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు బీసీలకు లేకపోవడం తీవ్రంగా నష్టపోతున్నారు. సమతౌల్యంపేరుతో కొన్ని సీట్లు ఇచ్చినా, గెలిచినవారికి ప్రాధాన్యం తక్కువే. మంత్రి పదవులు కూడా లెక్కకే ఇస్తారు. అధికారం ఏమీ ఉండదు. ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్నచోట బీసీ నేతలు మంత్రులైనా వారి చేతిలో అధికారం నేతిబీరకాయ చందంగా ఉంటుంది. రాజకీయ అధికారం లేకుండా బీసీ వర్గాల అభివృద్ధి సాధ్యంకాదని బీసీలు ఆందోళన చెందుతున్నాయి. రాజకీయ భాగస్వామ్యం కోసం వారు వ్యూహాత్మకంగా అడుగులు ముందుకు వేస్తున్నారు.

బీసీ వర్గాలలోని ఉత్సాహవంతులైన యువత రాజకీయంగా ఎదగడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, సామాజికంగా అన్ని విధాల వెనుకబడిన తాము ఏకం కాకపోతే మరో వందేళ్లయినా తమ బతుకుల్లో మార్పు రాదని అంటున్నారు. ముఖ్యంగా బీసీ వర్గాలలోని మేధావులు, ఉద్యోగులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. బీసీ కులాలన్నీ ఏకం కావడానికి అనేక అడ్డంకులు ఉన్నాయి. వాటిని అధిగమించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. బీసీలలో నాయకత్వ కొరత కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ముందు దానిని అధిగమించే ప్రయత్నంలో అన్ని జిల్లాల్లో యువతను ప్రోత్సహిస్తున్నారు. బీసీలలో ఎవరి కులాలు వారివి, ఎవరి వాదాలు, ఎవరి ఆలోచనలు, ఎవరి అభిప్రాయాలు వారివి. విభిన్న దృక్పథాలతో ఉన్న వారందరినీ కలపడానికి బీసీ అనే భావనతో ముందుకు వెళ్లడానికి మేధావి వర్గం ప్రయత్నిస్తోంది.

ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని ఈ నెల 11న హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున బీసీ డిక్లరేషన్-2023 మహాభ నిర్వహించారు. జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో బీసీలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్, జస్టిస్ వి.ఈశ్వరయ్య, ప్రొఫెసర్ మురళీ మనోహర్, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి.చంద్రకుమార్, బీపీ మండల్ మనవడు ప్రొఫెసర్ సూరజ్ యాదవ్ మండల్, జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు చౌదరి వికాస్ పటేల్, ప్రొఫెసర్ ఇనుకొండ తిరుమలి తదితరులు పాల్గొన్నారు. బీసీ ఉద్యమానికి మరింత ఊపునిచ్చేవిధంగా తెలంగాణలో బీసీ జర్నలిస్టులు కూడా రాజకీయంగా ఏకమయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణలో బీసీలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు బీఆర్ఎస్ చెప్పడమేగాక బీసీలకు రూ.లక్ష సహాయం పథకం కూడా ప్రకటించింది. బీజేపీ ఏకంగా పలు అంశాలతో బీసీ డిక్లరేషన్ ప్రకటించింది. కాంగ్రెస్ కూడా బీసీ డిక్లరేషన్ ప్రకటిస్తామని తెలిపింది.

ఈ నేపథ్యంలో బీసీ ముఖ్య నేతలు తెలంగాణ, ఏపీలలో అన్ని జిల్లాలలో పర్యటిస్తూ సభలు, సమావేశాలు నిర్వహిస్తూ, బీసీలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ నేతలు గుజ్జ కృష్ణ, డాక్టర్ నందకిషోర్, మల్లేశ్ తదితరులు రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. ఏపీలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు, ఆ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల తదితరులు పర్యటిస్తూ సభలు

బీసీ వర్గాలలోని ఉత్సాహవంతులైన యువత రాజకీయంగా ఎదగడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, సామాజికంగా అన్ని విధాల వెనుకబడిన తాము ఏకం కాకపోతే మరో వందేళ్లయినా తమ బతుకుల్లో మార్పు రాదని అంటున్నారు. ముఖ్యంగా బీసీ వర్గాలలోని మేధావులు, ఉద్యోగులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. బీసీ కులాలన్నీ ఏకం కావడానికి అనేక అడ్డంకులు ఉన్నాయి. వాటిని అధిగమించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. బీసీలలో నాయకత్వ కొరత కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ముందు దానిని అధిగమించే ప్రయత్నంలో అన్ని జిల్లాల్లో యువతను ప్రోత్సహిస్తున్నారు. బీసీలలో ఎవరి కులాలు వారివి, ఎవరి వాదాలు, ఎవరి ఆలోచనలు, ఎవరి అభిప్రాయాలు వారివి. విభిన్న దృక్పథాలతో ఉన్న వారందరినీ కలపడానికి బీసీ అనే భావనతో ముందుకు వెళ్లడానికి మేధావి వర్గం ప్రయత్నిస్తోంది.

నిర్వహిస్తున్నారు. మరోవైపు ఆగస్టు 7న తిరుపతిలో భారీ స్థాయిలో ఓబీసీ మహాసభ నిర్వహించనున్నట్లు కేసన శంకరరావు ప్రకటించారు. ఏపీలో ఇటు వైసీపీ, అటు టీడీపీ బీసీల జపం చేస్తున్నాయి. వైఎస్ జగన్ సీఎం కాగానే మంత్రి పదవులు, నామినేటెడ్ పదవులు బీసీలకు బాగా ఇచ్చారు. గతంలో ఇవ్వని కులాలకు కూడా కొన్ని పదవులు ఇచ్చారు. ఈ పదవుల వల్ల వారికి ఒరిగింది ఏమీలేదు. ఏవిధమైన అధికారంలేదు. అయినా, గుర్తించి పదవులు ఇచ్చారనే సంతృప్తి వారిలో కనిపిస్తోంది. టీడీపీ గత ప్రభుత్వంలో పదవులు ఇవ్వడంలో న్యాయం చేయలేదన్న విమర్శ ఉంది. ముఖ్యంగా నామినేటెడ్ పదవులు చివరి వరకు భర్తీచేయకుండా బీసీలకు అన్యాయం చేశారన్న భావన ఉంది. అయితే, పార్టీలో ఈ విషయమై చర్చ జరిగిందని, ఇక ముందు అలా జరగదని ఆ పార్టీ ముఖ్యులు చెబుతున్నారు. ఏదిఏమైనా ఈసారి ఇరు పార్టీలు పోటీపడి బీసీలకు టికెట్లు ఇచ్చే అవకాశం ఉంది. దానిని సద్వినియోగం చేసుకోవాలన్న ఆలోచనలో బీసీ నేతలు ఉన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా బీసీలు ఏ పార్టీ నుంచి పోటీ చేసినా వారికి మద్దతు ఇచ్చి గెలిపించాలని బీసీ నేతలు ఊరూరా తిరిగి ప్రచారం చేస్తున్నారు. పోటీపడే అభ్యర్థులందరూ బీసీలయితే ఏకాభిప్రాయంతో ఎవరో ఒకరికి మద్దతు ఇవ్వాలని, అలా సాధ్యంకానిపక్షంలో తటస్థంగా ఉండటం మంచిదన్న ఆలోచనకూడా వారిలో ఉంది. ఆర్థికంగా స్థితిమంతులు, విద్యావంతులైన బీసీ యువతను రాజకీయాల్లోకి ఆహ్వానించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయా కులాల పెద్దలను కలిసి అన్ని బీసీ కుల, ఉద్యోగ, వృత్తి సంఘాలను కలిపే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆర్థికంగా కూడా తగిన స్థాయిలో తమ వర్గానికి చెందిన వ్యాపారులు, ఉద్యోగుల నుంచి నిధులు సేకరించడానికి ప్రణాళికలు రూపొందించుకున్నారు. ప్రతి జిల్లాలో భారీ స్థాయిలో బీసీ సభలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. బీసీల బలం నిరూపించే ప్రయత్నాలు కూడా ముమ్మరంగా చేస్తున్నారు.

టీడీపీకి ప్రధాన ఓటు బ్యాంకుగా ఉన్న బీసీలను తమవైపు తిప్పుకునేందుకు వైసీపీ అధికారంలోకి వచ్చాక తీవ్రంగా ప్రయత్నిస్తోంది. బీసీల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారు. పదిమందికి పైగా మంత్రిపదవులు ఇచ్చారు. అసెంబ్లీ స్పీకర్ కూడా బీసీనే. 56 కార్పొరేషన్లను బీసీలకు కట్టబెట్టారు. పలు కార్పొరేషన్ల డైరెక్టర్లుగా బీసీలకు పెద్ద ఎత్తున అవకాశం ఇచ్చారు. ఎమ్మెల్సీలుగా కూడా వైసీసీ బీసీలకు అవకాశంఇచ్చింది. రాజ్యసభ సభ్యులుగా బీసీలైన ఆర్.కృష్ణయ్య, పిల్లి సుభాశ్ చంద్రబోస్, మోపిదేవి వెంకట రమణ, బీద మస్తాన్ రావు తదితరులను ఎంపిక చేశారు. బీసీలంటే మొదటగుర్తొచ్చేది కృష్ణయ్యే. అలాంటి కృష్ణయ్యను రాజ్యసభకు పంపడం ద్వారా తామే నిజమైన బీసీపక్షపాతి అనిచెప్పే ప్రయత్నంచేసింది వైసీపీ. అయితే, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య వైసీపీ తరఫున రాజ్యసభ సభ్యుడు కావడంతో ఉద్యమ ఊపు తగ్గింది.

సీనియర్ జర్నలిస్ట్ - 9440222914

కేంద్రం సేవల ఆర్డినెన్స్‌పై వైఖరి స్పష్టం చేయండి

పాట్నా సమావేశం నేపథ్యంలో విపక్షాలను కోరిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ : బీహార్ రాజధాని పాట్నాలో జూన్ 23న బీజేపీయేతర పార్టీల సమావేశంలో దేశ రాజధాని ఢిల్లీలో పరిపాలనా సేవల నియంత్రణపై కేంద్రం ఆర్డినెన్స్‌పై చర్చించి, ఈ అంశంపై తమ వైఖరిని స్పష్టం చేయాలని కోరుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రతిపక్ష నేతలకు లేఖ రాశారు. ఆప్ జాతీయ కన్వీనర్‌గా కూడా ఉన్న కేజ్రీవాల్, ప్రతిపక్ష నేతలను దీనిని 'ఢిల్లీ కేంద్రీకృత సమస్య'గా భావించవద్దని కోరారు. ప్రతిఘటించకపోతే బీజేపీ నేతృత్వంలోని కేంద్రం ఇతర రాష్ట్రాలకు కూడా ఇలాంటి ఆర్డినెన్స్‌లను తీసుకురావచ్చని పేర్కొన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కోవడానికి ఉమ్మడి వ్యూహాన్ని రూపొందించేందుకు బీహార్ ముఖ్యమంత్రి, జనతాదళ్ (యునైటెడ్) నాయకుడు నితీశ్ కుమార్ శుక్రవారం ప్రతిపక్ష పార్టీల సమావేశాన్ని పాట్నాలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కేజ్రీవాల్ కూడా హాజరు కానున్నారు. రాజ్యసభలో కేంద్రం ఆర్డినెన్స్‌కు సంబంధించిన బిల్లును ఓడించడం చుట్టూనే సమావేశంలో చర్చించాల్సిన మొదటి విషయం గురించి కేజ్రీవాల్ తన లేఖలో నొక్కి చెప్పారు. 'ఈ ఆర్డినెన్స్‌ను తీసుకురావడం ద్వారా కేంద్రం ఢిల్లీలో ఒక ప్రయోగం చేసింది. ఇది విజయవంతమైతే, బీజేపీయేతర రాష్ట్రాల్లోనూ ఇలాంటి ఆర్డినెన్స్‌లు తెచ్చి, ఉమ్మడి జాబితాలోని సబ్జెక్టులకు సంబంధించి అధికారాలను లాక్కుంటుందని ఆయన జూన్ 20 నాటి లేఖలో పేర్కొన్నారు. 'ప్రధాన మంత్రి 33 రాష్ట్రాలను లెఫ్టినెంట్ గవర్నర్లు, గవర్నర్ల ద్వారా నడిపించే రోజు ఎంతో దూరంలో లేదు' అని కేజ్రీవాల్ అన్నారు. 'ఈ సమావేశంలో ఆర్డినెన్స్‌పై అన్ని పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాలని, పార్లమెంటులో దీనిని ఓడించడానికి వ్యూహాన్ని చర్చించాలని నేను అభ్యర్థిస్తున్నాను' అని పేర్కొన్నారు.

ఈ సమస్యను సమగ్ర కోణంలో చూడాలని, దీనిని 'ఢిల్లీ కేంద్రీకృత' సమస్యగా భావించవద్దని ప్రతిపక్ష పార్టీలను కోరారు. ఈ ఆర్డినెన్స్ ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరమని ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ తెలిపారు. 'నేను ఈ విషయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశాను. ఇది సగం రాష్ట్రం అయినందున ఢిల్లీ సందర్భంలో మాత్రమే అటువంటి ఉత్తర్వు విధించబడుతుందని భావించడం తప్పు. ఇదే విధమైన ఉత్తర్వు ద్వారా ఉమ్మడి జాబితాలో పేర్కొన్న ఏదైనా పూర్తి స్థాయి రాష్ట్ర హక్కులను కేంద్ర ప్రభుత్వం తొలగించవచ్చు' అని అన్నారు. 'అందువల్ల, అన్ని పార్టీలు, వ్యక్తులు ఏకతాటిపైకి రావడం, ఎట్టి పరిస్థితుల్లోనూ పార్లమెంటులో ఆమోదం పొందకుండా చూసుకోవడం చాలా కీలకం' అని పేర్కొన్నారు. ఆర్డినెన్స్‌కు సంబంధించిన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడితే, ప్రతిపక్ష పార్టీలు ఏకతాటిపైకి వచ్చి దానిని ఓడించాల్సిన అవసరం ఉందని కేజ్రీవాల్ నొక్కి చెప్పారు. 'ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందితే, అది ఢిల్లీలో ప్రజాస్వామ్యానికి అంతం అవుతుంది. తాము కోరుకున్న ప్రభుత్వాన్ని ఎన్నుకునే అధికారం ఢిల్లీ ప్రజలకు ఉండదు. లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నేరుగా ఢిల్లీని పరిపాలిస్తుంది. ప్రజలు ఏ పార్టీని ఎన్నుకున్నా వారికి అధికారం ఉండదు. ఢిల్లీ తర్వాత అన్ని రాష్ట్రాల్లో ఒక్కొక్కటిగా ప్రజాస్వామ్యం రద్దవుతుంది' అని ఆయన అన్నారు. ఢిల్లీ పౌరులకు సంఘీభావంగా నిలబడి కేంద్రం ప్రకటించిన 'రాజ్యాంగ విరుద్ధ' ఆర్డినెన్స్‌ను గట్టిగా వ్యతిరేకించినందుకు అన్ని ప్రతిపక్ష పార్టీలకు ఆప్ జాతీయ కన్వీనర్ కృతజ్ఞతలు తెలిపారు.

యోగాకు ప్రాచుర్యం కల్పించింది నెహ్రూనే: కాంగ్రెస్

న్యూఢిల్లీ: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మన ప్రస్తుత ప్రభుత్వం తోపాటు అందుకు మొదట పునాది వేసిన మొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూను కూడా గుర్తు చేసుకోవాలని అన్నారు కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాకు మొట్టమొదట ప్రాచుర్యం కల్పించిన వ్యక్తిగా భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూని గుర్తు చేసి ఆయన యోగా చేస్తున్న ఫోటోను జతచేసి అందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ... " యోగాకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలన్న తాపత్రయంతో యోగాను జాతీయ విధానాల్లో చేర్చిన నెహ్రూ గారికి కృతజ్ఞతలు. మన శారీరక దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడే ఈ ప్రాచీన విద్యను అందరం ఆచరిద్దాం." అని కాంగ్రెస్ పార్టీ ట్వీట్ చేయగా... దానికి కొనసాగింపుగా శశి థరూర్... "భారత ప్రభుత్వం తోపాటు యోగాకు ఇంతటి ప్రాచుర్యం కల్పించిన ప్రతి ఒక్కరికీ ఈ గుర్తింపు దక్కాలి. యోగా మనలోని అంతర్గత శక్తిని ఉత్తేజింప చేస్తుందని దశాబ్దాలుగా నేను వాదిస్తూనే ఉన్నాను. ఐక్యరాజ్యసమితి ద్వారా యోగా ప్రాధాన్యతను ప్రపంచానికి తెలియజేయడం గొప్ప విషయం" అని ట్వీట్ చేశారు.

విశ్వాసం కోల్పోయాం

ప్రధాని మోదీకి మణిపూర్ బీజేపీ ఎమ్మెల్యేల లేఖ

ఇంఫాల్: జాతుల మధ్య వైరంతో మణిపూర్‌లో చెలరేగిన హింసాకాండను నియంత్రించడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైందని ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలే అంగీకరిస్తున్నారు. 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలతో సహా తొమ్మిది మంది మైతీ వర్గానికి చెందిన శాసనసభ్యులు ఈ మేరకు ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఇందుకు సంబంధించిన మెమోరాండంను ప్రధాన మంత్రి కార్యాలయానికి సమర్పించారు. 'రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయారు' అని అందులో పేర్కొన్నారు. హింసలో వంద మందికి పైగా మరణించారని, భారీగా ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. సంక్షోభాన్ని పరిష్కరించేందుకు మైతీ, కుకీ ఎమ్మెల్యేలతో చర్చలు జరపాలని కోరారు. మైతీ వర్గ బీజేపీ, ఎన్‌పీపీ ఎమ్మెల్యేలు కేంద్ర మంత్రులను కూడా కలిశారు. మైతీ, కుకీ తెగల ప్రజలు ఆయుధాలు చేతబట్టి బంకర్లలో తలదాచుకుంటున్నారు. ఎప్పుడు, ఎటువైపు నుంచి ప్రమాదం తరుముకొస్తుందో తెలియక రాత్రింబవళ్లు పహారా కాస్తున్నారు. మగవారు ఆయుధాలు చేతబట్టి గ్రామాలను రక్షిస్తుంటే.. మహిళలు వారికి వండిపెడుతూ ఆకలిదప్పులు తీరుస్తున్నారు. రాష్ట్రంలో 18 నుంచి 45 ఏళ్ల వయసులోపు వారు తుపాకులు చేతబట్టి తీవ్రవాదుల నుంచి గ్రామాలను కాపాడుకునే పనిలో ఉండగా వృద్ధులు పహారా కాస్తున్నారు. మాజీ సైనికుడైన 48 ఏళ్ల బాబీ సింగ్ తన గ్రామంలోని యువతకు తుపాకులపై శిక్షణ ఇస్తున్నారు. కంగ్‌పోక్పి గ్రామానికి చెందిన ప్రైవేటు ఉపాధ్యాయుడు హాపోపు గుయెటి తుపాకులు, పేలుడు పదార్థాలను చేతబట్టుకుని గ్రామ రక్షణకు సిద్ధమయ్యారు.

దేశమంతటా ఎంబీబీఎస్‌కు ఉమ్మడి కౌన్సెలింగ్

న్యూఢిల్లీ: ఎంబీబీఎస్ అడ్మిషన్లు, పరీక్షలకు సంబంధించి దేశవ్యాప్తంగా ఒకే నిర్దిష్టమైన కేలెండర్‌ను రూపొందిస్తూ 'జాతీయ వైద్యకమిషన్' (ఎన్ఎంసీ) మార్గదర్శకాల్ని విడుదల చేసింది. ఎంబీబీఎస్ అడ్మిషన్ల ప్రక్రియ ఆగస్టు1న ప్రారంభించి, ఆగస్టు 30న ముగించాలని రాష్ట్రాలకు సూచించింది. ఇక నుంచి సప్లిమెంటరీ బ్యాచ్‌లు ఉండవని, 2024 నుంచి కామన్ కౌన్సెలింగ్ ఉంటుందని మార్గదర్శకాల్లో పేర్కొంది. 'గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ రెగ్యులేషన్స్ 2023' పేరుతో రూపొందించిన మార్గదర్శకాలు వచ్చే ఏడాది అమల్లోకి రాబోతున్నట్టు ఎన్ఎంసీ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

తమిళనాడులో నేటి నుంచి 500 మద్యం దుకాణాల మూత

చెన్నై: తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న 500 మద్యం దుకాణాలను మూసి వేస్తున్నట్టు ప్రభుత్వ రిటైలర్ టాస్మాక్ బుధవారం వెల్లడించింది. తొలి విడతలో పాఠశాలలు, ఆలయాల సమీపంలో ఉన్న మద్యం దుకాణాలను మూసివేస్తున్నట్టు తెలిపింది. ఎన్నికల సమయంలో స్టాలిన్ సారథ్యంలోని డీఎంకే సంపూర్ణ మద్య నిషేధం అమలు చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే డీఎంకే అధికారంలోకి వచ్చాక మద్యం విధానంలో కీలక మార్పులు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మార్చి 31 నాటికి 5329 రిటైల్ మద్యం దుకాణాలు ఉండగా.. తొలుత 500 దుకాణాలను మూసివేసేందుకు గుర్తించినట్టు ఏప్రిల్ 12న సెంథిల్ బాలాజీ ప్రకటించారు.

తమిళనాడు సీఎం స్టాలిన్ ఆదేశాల మేరకు ఏప్రిల్ 20న ఇచ్చిన జీవోను ఈ సందర్భంగా తమిళనాడు రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ (టాస్మాక్) గుర్తు చేసింది. ఆ జీవో ఆధారంగానే 500 రిటైల్ మద్యం దుకాణాలను గుర్తించి జూన్ 22 నుంచి మూసివేస్తున్నట్టు తెలిపింది.

రూ.290 కోట్ల విదేశీ, భారతీయ కరెన్సీ స్వాధీనం: ఈడీ

న్యూఢిల్లీ: కేరళలో ఈ వారం ప్రారంభంలో హవాలా ఆపరేటర్లు, అక్రమ విదేశీ మారక డీలర్ల నెట్‌వర్క్‌పై దాడుల అనంతరం రూ.2.90 కోట్ల మేర విదేశీ, భారతీయ నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) బుధవారం తెలిపింది. విదేశీ మారక నిర్వహణ నిబంధనల ప్రకారం జూన్ 19న 14 చోట్ల సోదాలు నిర్వహించినట్లు దర్యాప్తు సంస్థ పేర్కొంది. విదేశీ నగదు మారకం, బహుమతులు, వస్త్రాలు, ఆభరణాలు, రెడీమేడ్ గార్మెంట్స్ షాపుల్లో హవాలా కార్యకలాపాలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు ఈ సోదాలు నిర్వహించినట్లు ఈడీ తెలిపింది. సుమారు రూ. 1.50 కోట్ల విలువైన 15 దేశాల కరెన్సీ, రూ. 1.40 కోట్ల విలువైన భారతీయ కరెన్సీని స్వాధీనం చేసుకున్నట్లు వివరించింది.

ముంబైలో ఈడీ దాడులు

ముంబై: శివసేన (యూబీటీ) నాయకుడు సంజయ్ రౌత్ సన్నిహితుడైన వ్యాపారవేత్త సుజిత్ పాట్కర్‌పై మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బుధవారం ముంబైలోని 15 ప్రదేశాలలో దాడులు నిర్వహించింది. పాట్కర్,అతని ముగ్గురు భాగస్వాములు... కోవిడ్ మహమ్మారి సమయంలో కోవిడ్ 19 ఫీల్డ్ ఆసుపత్రుల నిర్వహణ కోసం మోసపూరితంగా ముంబై మున్సిపల్ కార్పొరేషన్ నుంచి కాంట్రాక్టులను పొందినట్లు ఆరోపణలున్నట్లు సంబంధిత అధికారి తెలిపారు. కోవిడ్-19 ఆస్పత్రుల మేనేజ్‌మెంట్ కాంట్రాక్టులకు సంబంధించి బృహన్‌ముంబై మునిసిపల్ కార్పొరేషన్ (బీఎమ్‌సీ)కి చెందిన కొంతమంది అధికారులు, ఐఏఎస్ అధికారి సంజీవ్ జైస్వాల్‌తో సహా ఇతర వ్యక్తుల నివాసాలు, ప్రాంగణాలపై దాడులు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇక్కడి ఆజాద్ మైదాన్ పోలీస్ స్టేషన్‌లో గతేడాది ఆగస్టులో లైఫ్‌లైన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ సంస్థ, పాట్కర్, అతని ముగ్గురు భాగస్వాములపై ఫోర్జరీ కేసు నమోదైంది. ఈ ఎఫ్ఐఆర్ ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేసేందుకు ఈడీ కేసు నమోదు చేసిందని అధికారి వివరించారు.

మరో నాలుగు 'బోయింగ్-737'లను కొనుగోలు చేస్తాం: 'ఆకాసా'

న్యూఢిల్లీ: మరో నాలుగు బోయింగ్ 737 మ్యాక్స్ విమానాలను కొనుగోలు చేయనున్నట్లు అకాసా ఎయిర్ ప్రకటించింది. అలాగే దాని విస్తరణ ప్రణాళికలలో భాగంగా ఈ సంవత్సరం 'మూడు అంకెల' ఎయిర్‌క్రాఫ్ట్ ఆర్డర్‌ను వెల్లడిస్తామని కూడా తెలిపింది. ప్రస్తుతం ప్యారిస్‌లో జరుగుతున్న ఎయిర్ షోలో ఈ విషయాన్ని ఆ సంస్థ వెల్లడించింది. ఇరవై మూడు 737-8ఎస్, యాభైమూడు అధిక-సామర్థ్యం గల 737-8-200 విమానాలు సహా మొత్తం 76 విమానాల కోసం ఇప్పటికే ఉంచబడిన 72 విమానాల ఆర్డర్‌కు ఇది కొనసాగింపు అని విమానయాన సంస్థ వివరించింది అకాసా ఎయిర్ వ్యవస్థాపకుడు వినయ్ దూబే మాట్లాడుతూ... మా అంతర్జాతీయ విస్తరణకు మద్దతుగా మరో నాలుగు బోయింగ్ 737-8 విమానాలను చేర్చేందుకు ఎయిర్‌లైన్ ఉత్సాహంగా ఉందని, రాబోయే నాలుగేళ్లలో 72 విమానాల ప్రారంభ ఆర్డర్‌ను 76కి తీసుకువెళుతుందని చెప్పారు.

మిజోరం పాఠశాలలకు మణిపూర్ చిన్నారులు

1,500 మంది చేరారన్న విద్యాశాఖ డైరెక్టర్

ఐజ్వాల్ : హింసాత్మక మణిపూర్ నుంచి కుటుంబాలతో సహా మారిన 1,500 మందికి పైగా పిల్లలు మిజోరాంలోని వివిధ పాఠశాలల్లో చేరారని విద్యా శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. స్థానభ్రంశం చెందిన పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా ప్రవేశం కల్పించామని మిజోరం విద్యాశాఖ డైరెక్టర్ లాల్సాంగ్లియానా పీటీఐకి వెల్లడించారు. వారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు అవసరమైన పత్రాలు సమర్పించలేకపోయినా పాఠశాలల్లో చేరేందుకు అనుమతించామని అన్నారు. ఇదిలావుండగా, మణిపూర్ నుంచి 11,800 మంది అంతర్గతంగా నిర్వాసితులైన వారికి ఉపశమనం కలిగించడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి ద్రవ్య సహాయం పొందుతుందని మిజోరం హోం కమిషనర్, కార్యదర్శి హెచ్ లాలెంగ్మావియా ఆశాభావం వ్యక్తం చేశారు. మణిపూర్ నిర్వాసితులపై మంగళవారం జరిగిన కార్యనిర్వాహక కమిటీ సమావేశంలో లాలెంగ్‌మావియా మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కోరిన సహాయాన్ని కొనసాగించేందుకు తాను ఇతర అధికారులతో కలిసి పర్యాటక శాఖ మంత్రి రాబర్ట్ రొమావియా రాయ్‌టే‌తో కలిసి ఢిల్లీకి వెళ్లినట్లు తెలిపారు. నిర్వాసితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి రూ.10 కోట్లు కోరిందని తెలిపారు. నిర్వాసితుల ప్రస్తుత పరిస్థితి, సహాయ చర్యలను సమీక్షించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశారు. వర్షాకాలం సమీపిస్తున్నందున నిర్వాసితులను తాత్కాలిక నివాసాలలో ఉంచకుండా వారికి ఆశ్రయం కల్పించేందుకు అనువైన ప్రభుత్వ భవనాలను ఖాళీ చేయాలని సమావేశం నిర్ణయించింది. నిర్వాసితులకు సహాయాన్ని అందించేందుకు నిధులు సేకరించాలని, భావసారూప్యత కలిగిన శాసనసభ్యులు, ప్రభుత్వ ఉద్యోగుల నుంచి కూడా విరాళాలు సేకరించాలని నిర్ణయించారు. మంగళవారం నాటికి పొరుగున ఉన్న మణిపూర్‌కు చెందిన 11,870 మంది మిజోరాంలోని మొత్తం 11 జిల్లాల్లో ఆశ్రయం పొందారు. ఉత్తర మిజోరాంలోని కొలాసిబ్ జిల్లాలో ప్రస్తుతం అత్యధికంగా 4,292 మంది ఆశ్రయం పొందారు. ఆ తర్వాత ఐజ్వాల్ జిల్లాలో 3,866 మంది, సైచువల్ జిల్లాలో 2,905 మంది ఉన్నారు. మిగిలిన 816 మంది చంఫాయ్, లుంగ్లీ, మమిత్, ఖౌజాల్, హ్నాథియల్, సెర్చిప్, సియాహా, లాంగ్ట్లై జిల్లాల్లో తలదాచుకున్నారు. ఐజ్వాల్, సైచువల్, కొలాసిబ్ జిల్లాల్లో ప్రభుత్వం, గ్రామ అధికారులు కనీసం 35 సహాయ శిబిరాలను ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, చర్చిలు, గ్రామస్తులు నిర్వాసితులకు ఆహారం అందిస్తున్నారు.

తమిళనాడు మంత్రి బాలాజీకి బైపాస్ శస్త్రచికిత్స

చెన్నై: తమిళనాడు విద్యుత్ శాఖ మంత్రి వి.సెంథిల్ బాలాజీకి బుధవారం ఉదయం కావేరి ఆసుపత్రిలో హార్ట్ కరోనరీ ఆర్టరీ బైపాస్ శస్త్రచికిత్స జరిగింది. ఆ తర్వాత మంత్రి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆసుపత్రి అధికారులు తెలిపారు. మరోపక్క సుప్రీంకోర్టులోను మంత్రికి ఊరట లభించింది. చికిత్స పొందుతున్న బాలాజీని ప్రైవేటు ఆస్పత్రికి తరలించేందుకు అనుమతిస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై 'స్టే' విధించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. రాష్ట్ర రవాణా శాఖలో 'ఉద్యోగాల కోసం నగదు' కుంభకోణంలో బాలాజీని అరెస్టు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మద్రాస్ హైకోర్టు ఆదేశాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కాగా మంత్రిని ఇక్కడి ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నుంచి ప్రైవేట్ కావేరి ఆస్పత్రికి తరలించేందుకు హైకోర్టు గత వారం అనుమతించింది. మంత్రి బాలాజీ ఆరోగ్యం ప్రస్తుతం స్థిరంగా ఉందని, శస్త్రచికిత్స అనంతరం కార్డియోథొరాసిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో వైద్యుల బృందం ఆయన్ను పర్యవేక్షిస్తోందని కావేరీ ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. కాగా బాలాజీ ఆరోగ్యం గురించి తెలుసుకోవడానికి తాను వైద్యులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని తమిళనాడు ఆరోగ్య మంత్రి సుబ్రమణియన్ తెలిపారు. 47 సంవత్సరాల బాలాజీ జూన్ 14న కరోనరీ యాంజియోగ్రామ్ చేయించుకున్నారు. అనంతరం వైద్యులు బైపాస్ సర్జరీని సిఫార్సు చేశారు. మంత్రి బాలాజీని జూన్ 14న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసిన తరువాత ఛాతీ నొప్పి రావడంతో చెన్నైలోని ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్చారు. జూన్ 15న మద్రాసు హైకోర్టు అతనికి నచ్చిన ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు అనుమతించింది. అనంతరం తమిళనాడు ప్రభుత్వ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నుంచి ఆళ్వార్‌పేటలోని కావేరి ఆస్పత్రికి తరలించారు.

బీజేపీని ఓడించాలి: సత్యపాల్ మాలిక్

న్యూఢిల్లీ : బీజేపీకి అధికారమే పరమావధి అని, అందుకోసం జాతుల మధ్య చిచ్చుపెడుతున్నదని జమ్మూకశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ అన్నారు. బీజేపీని ఓడించకపోతే దేశం యావత్తు మణిపూర్‌లా మంటల్లో కాలిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజస్థాన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారం కోసం బీజేపీ ఎంతకైనా తెగిస్తుందన్నారు. హింసతో మణిపూర్ అట్టుడికిపోతుంటే, ప్రధాని మోదీ మాట్లాడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని ఇప్పటికైనా మాట్లాడాలన్నారు. హింసకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

సీఎంపై పంజాబ్ గవర్నర్ అలక

చండీఘఢ్ : పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వానికి, రాష్ట్ర గవర్నర్ మధ్య విభేదాలు తీవ్రతరమయ్యాయి. పంజాబ్ సీఎం భగవంత్ మాన్ తనను అసెంబ్లీ వేదికగా అవమానించారని గవర్నర్ భన్వరిలాల్ పురోహిత్ ఆరోపించారు. గవర్నర్ ఎన్నో లవ్ లెటర్లు రాస్తున్నారని రాష్ట్ర సీఎం మాట్లాడారని గుర్తుచేశారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై ముఖ్యమంత్రి నుంచి సమాచారం కోరే హక్కు గవర్నర్‌కు ఉంటుందని స్పష్టం చేశారు.తానేమీ వ్యక్తిగత వివరాలు సీఎంను అడగలేదని అన్నారు. రాజ్యాంగ నిబంధనలు, సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం తన లేఖలన్నింటికీ సీఎం బదులివ్వాలని తేల్చిచెప్పారు. తనకు హెలికాప్టర్ ఇచ్చారని సీఎం చెబుతున్నారని, తాను దీన్ని అధికారిక కార్యక్రమాలకే వాడుతున్నాను తప్ప వ్యక్తిగతంగా వాడుకోవడం లేదని అన్నారు. తాను రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలను సందర్శించగా ఆ సమయంలో తన వెంట పంజాబ్ అధికారులు కూడా ఉన్నారని చెప్పారు.

ఉత్సాహంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

- ప్రపంచవ్యాప్తంగా లక్షల మంది యోగాసనాలు
- లడఖ్ ఎత్తుల నుంచి కేరళ నీటి లోతుల వరకు
- వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో... ఐఎన్ఎస్ విక్రాంత్ పైనా...

న్యూఢిల్లీ : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రజలు బుధవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా లక్షల మంది ప్రజలు క్రమశిక్షణగా యోగాసనాలు ప్రదర్శించారు. దేశంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలు యోగాసనాలు వేశారు. భారతదేశం ఎల్లప్పుడూ ఏకం చేసే, స్వీకరించే, ఆలింగనం చేసుకునే సంప్రదాయాలను పెంపొందించుకుంటోందని అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉదయం వీడియో సందేశంలో పేర్కొన్నారు. 'యోగా ద్వారా మన వైరుధ్యాలు, అడ్డంకులు, ప్రతిఘటనలను తొలగించుకోవాలి. 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని ప్రపంచానికి ఉదాహరణగా చూపాలి' అని మోదీ అన్నారు. బుధవారం న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో వేడుకలకు నాయకత్వం వహిస్తారు. 2014లో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతిపాదనను ప్రస్తావిస్తూ, 'భారతదేశం పిలుపుతో 180కి పైగా దేశాలు కలిసి రావడం చారిత్రాత్మకం, అపూర్వమైనది' అని ఆయన అన్నారు. ఆర్కిటిక్, అంటార్కిటికాలోని భారత పరిశోధనా కేంద్రాల పరిశోధకులు కూడా ఈ వేడుకల్లో పాల్గొంటున్నందున ఈ సంవత్సరం, ఈ రోజు ప్రత్యేకతని మోదీ తెలిపారు. స్వదేశానికి తిరిగి అనేక లక్షల మంది చేరారు. లడఖ్ ఎత్తుల నుంచి కేరళలోని నీటి అడుగున లోతు వరకు, ఐఎన్ఎస్ విక్రాంత్, వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో భోపాల్ నుంచి న్యూఢిల్లీకి, బహిరంగ ప్రదేశాల నుంచి స్టూడియోలు, ఇళ్లకు, కార్యాలయాలకు యోగాసనాలు చేరుకున్నాయి. పార్లమెంటు, ఢిల్లీలోని పురానా క్విలా వంటి చారిత్రాత్మకమైన, సుందరమైన నేపథ్యాలకు అనుగుణంగా కొందరు ఆసనాలు వేశారు. మరికొందరు స్థల పరిమితులకు అనుగుణంగా వందే భారత్ రైలులో సాగదీయాల్సిన అవసరం లేని ఆసనాలు వేయడం లేదా కుర్చీలపై ప్రాణాయామం చేయడం చేశారు. యోగా ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప బహుమతిగా అభివర్ణిస్తూ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమె యోగా చేస్తున్న చిత్రాన్ని ట్విట్టర్‌లో పంచుకున్నారు. 'యోగా శరీరం, మనస్సును కలిపేస్తుంది. ఇది జీవితానికి ఒక సంపూర్ణమైన విధానం. మన చుట్టూ పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కోవటానికి యోగా మనందరికీ మంచి స్థితిలో ఉండటానికి సహాయపడుతుంది. ఈ రోజున ప్రతి ఒక్కరూ యోగాను తమలో స్వీకరించాలని నేను కోరుతున్నాను. రోజువారీ జీవితంలో దాని పరివర్తన శక్తిని అనుభవించండి' అని ఆమె ట్వీట్ చేసింది. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ నగరంలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ నేతృత్వంలో 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జాతీయ వేడుకలు జరిగాయి. యోగా ప్రపంచ ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్న ఆయన, భారతీయులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు వెల్‌నెస్ క్రమశిక్షణను అలవర్చుకోవాలని కోరారు. భారతదేశం చేస్తున్న కృషి వల్ల యోగా సార్వత్రిక పండుగగా మారిందని ఉప రాష్ట్రపతి అన్నారు. ఈ సంవత్సరం థీమ్ 'వసుధైవ కుటుంబం' (ప్రపంచం ఒకే కుటుంబం). జబల్‌పూర్‌లోని గారిసన్ గ్రౌండ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ధన్‌ఖర్ మాట్లాడుతూ యోగా అనేది ఒకరోజు కార్యక్రమం కాదని, రోజూ చేసే వ్యాయామం అని, ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దానిని మతపరంగా అనుసరించాలనే సంకల్పం తీసుకోవాలని కోరారు. 'ఈ రోజు సార్వత్రిక సౌభ్రాతృత్వ సందేశ దినం. ఇది వసుధైక కుటుంబం (ప్రపంచం ఒకే కుటుంబం) గురించి మన సాంస్కృతిక ఆలోచనను ప్రతిబింబిస్తుంది' అని ఆయన అన్నారు. పొరుగున ఉన్న గుజరాత్‌లోని సూరత్ పట్టణంలో లక్ష మందికి పైగా ప్రజలు ఒకే చోట యోగాసనాలు వేసేందుకు హాజరుకావడం 'కొత్త గిన్నిస్ వరల్డ్ రికార్డు' అని రాష్ట్ర మంత్రి హర్ష్ సంఘవి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1.25 కోట్ల మంది యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తెలిపారు. భారతదేశపు మొట్టమొదటి దేశీయంగా నిర్మించిన విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌లో వందలాది మంది నావికా సిబ్బందితో యోగా చేసిన అనంతరం కొచ్చిలో మీడియాతో మాట్లాడిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్... యోగాను ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవడం భారతదేశానికి గర్వకారణమని, గొప్ప సంస్కృతిని ప్రపంచం గుర్తించిందని, దానిని స్వీకరించిందని ఇది చూపిస్తుందని తెలిపారు. అనేక మంది ముఖ్యమంత్రులు, మంత్రులు, గవర్నర్లు దేశంలోని వారి వారి ప్రాంతాల్లో 'ఆసనాలు' ప్రదర్శించారు. కేంద్ర మంత్రులు హర్దీప్ సింగ్ పూరీ, మన్‌సుఖ్ మాండవియా, పీయూష్ గోయల్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె.సక్సేనా నగరంలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. కేంద్ర పెట్రోలియం మంత్రి పూరీ ఒక ట్వీట్‌లో, 'వసుధైక కుటుంబం' కోసం యోగా' అని పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో యోగాసనాలను ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పాల్గొని యోగా ఒత్తిడిని తగ్గిస్తుందని అన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ కె.టి.పర్నాయక్ (రిటైర్డ్) మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం క్రమం తప్పకుండా యోగా సాధన చేయాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గోవా రాజధాని పనాజీలో రాజ్‌భవన్‌లో జీ20 పర్యాటక మంత్రివర్గ సమావేశానికి

మహాబలిపురంలో యోగా చేసిన జీ20 ప్రతినిధులు

మహాబలిపురం: భారతదేశం జీ20 ప్రెసిడెన్సీలో భాగంగా జీ20 సస్టైనబుల్ ఫైనాన్స్ వర్కింగ్ గ్రూప్ సమావేశం మహాబలిపురంలోని సుందరమైన తీర దేవాలయంలో జరిగింది. బుధవారంనాడు అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో సమావేశం చివరి రోజును ఉదయాన్నే ప్రారంభించింది. దీంతో ప్రతినిధులందరూ యోగాలో పాల్గొన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిద్ధలో పాల్గొనే వారితో పాటు జీ20 ప్రతినిధుల కోసం రిఫ్రెష్ యోగా సెషన్ నిర్వహించారు. దాదాపు 100 మంది ఈ సమావేశంలో పాల్గొన్నారు.

హాజరైన ప్రతినిధులు వివిధ 'ఆసనాలు' ప్రదర్శించారు. జీ20 చిహ్నం, గోవా, 'శాంతి, సామరస్యాలకు యోగా' అని పేర్కొన్న టీ-షర్టులు ధరించి, ఆస్ట్రేలియా, జర్మనీ, ఇటలీ, దక్షిణ కొరియా నుంచి ప్రతినిధులు, అనేక మంది పర్యాటక మంత్రిత్వ శాఖ అధికారులు మార్గదర్శకత్వంలో కొన్ని సాధారణ యోగాసనాలను ప్రదర్శించారు. గోవాలో జరిగే జీ20 సమావేశాలకు హాజరయిన జర్మన్ ప్రతినిధి బృందం అధిపతి డైటర్ జానెసెక్ మాట్లాడుతూ యోగా జర్మనీలో కూడా ప్రసిద్ధి చెందిందని, ఇది రెండు దేశాల మధ్య మరింత సహకారానికి సహాయపడుతుందని తెలిపారు.

కృష్ణా మిల్క్ యూనియన్

VIJAYA

లక్షా యాభైవేల పాడి రైతు కుటుంబాల సంస్థ

విశాలాంధ్ర 71వ వార్షికోత్సవం శుభాకాంక్షలు

గత యాభై ఏళ్ళకు పైగా వినియోగదారులకు నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులను అందిస్తూ విశేషమైన ప్రజాదరణతో విశ్వసనీయతకు మారు పేరుగా నిలిచి, కాలాను గుణంగా నూతన పాల ఉత్పత్తులను తయారు చేస్తూ, అప్పటికి, ఇప్పటికి చెక్కుచెదరని నాణ్యతను పాటిస్తున్న పాడి రైతుల సహకార సంస్థ.



సహకార సంస్థలో పాల ఉత్పత్తులనే
కొనుగోలు చేద్దాం
పాడి రైతులకు అండగా నిలుద్దాం.

విజయ

శ్రీ చలసాని ఆంజనేయులు గారు
ఛైర్మన్, కృష్ణా మిల్క్ యూనియన్

KUSALAVA GROUP

విశాలాంధ్ర 71వ వార్షికోత్సవం

Quantum eScooters

GO **ELECTRIC.**
GO **QUANTUM.**

Zero down payment
100% on road finance*
Starting from **₹85,470** Ex-showroom

Visit: Kusalava Electric, Currency Nagar I **Call:** 79977 10236

*Terms and conditions apply

Printed & published by Edupuganti Nageswara Rao on behalf of Visalaandhra Vignana Samithi, Printed at Visalaandhra Press, Chandram Buildings, Machavaram, Vijayawada, Andhra Pradesh. Published at Visalaandhra Vignana Samithi, 33-22-2, Visalaandhra Road, Chuttugunta, Vijayawada - 520004, Andhra Pradesh. EDITOR : R.V. RAMARAO. RNI No. 1138/57, Postal: Regd. No.VJA: VJ/042/2021-23, Phones : Editorial :2430220, Manager : 2431301, Fax No. 0866 2431780, E-Mail : ap.visalaandhra@gmail.com.

సాగునీటి ప్రాజెక్టుల కోసం ఉద్యమం

26న పోలవరం వద్ద భారీగా సభ

అనంత రైతు గర్జన సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం: కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో సీఎం జగన్ ఇద్దరూ రైతులకు ద్రోహం చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ పనులు వెంటనే చేపట్టాలని,హంద్రీ నీవా కాలవను వెడల్పు చేసి పదివేల క్యూసెక్కులకు పెంచాలని, సమాంతర కాలవ నిర్మించాలని, కర్నాటకలో ఎగువ భద్ర, నవలీ ప్రాజెక్టులను ఆపాలని, అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని, పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులకు రుణమాఫీలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీగా రైతు గర్జన సభ నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీశ్, తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు కాలువ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తులసిరెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండిగ్ ప్రాజెక్టులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయనీ, సీఎం జగన్ రైతు సంక్షేమాన్ని విస్మరించి వ్యవసాయ రంగం, నీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగానికి నిధులు ఖర్చు చేయకపోవడమే కాకుండా రాష్ట్రంలో ఒక్క పిల్ల కాలువ సైతం తవ్విన దాఖలాలు లేవన్నారు. దీంతో వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలు పూర్తిగా నష్టపోతున్నాయని చెప్పారు. ఇది చాలదన్నట్లుగా రాష్ట్రానికి వర ప్రదాయినిగా చెప్పుకునే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం సైతం అతీగతీ లేకుండా పోయిందని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికే జిల్లాలో హెచ్ఎల్సీ ద్వారా నీటి సరఫరా గగనమయిపోయిందనీ, కర్నాటకలో ఎగువ భద్ర లిఫ్ట్ ఇరిగేషన్, నవలి ప్రాజెక్టులు నిర్మిస్తే రాయలసీమ ప్రయోజనాలు పూర్తిగా దెబ్బతింటా యన్నారు. హంద్రీ నీవా కాలువ సామర్థ్యం 10వేల క్యూసెక్కులకు పెంచుతామని ఎన్నికల సమయంలో నమ్మబలికిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు సీఎంగా బాధ్యతలు చేపట్టి హామీని విస్మరించి రైతులకు తీరని ద్రోహం చేశారని విమర్శించారు. ఇటీవల అకాల వర్షాలకు పంటలు పూర్తిగా నష్టపోయి ఆర్థికంగా చితికిపోయిన రైతులను సీఎం జగన్ ఏమాత్రం పట్టించుకోవడంలేదని తూర్పారబట్టారు. మరోవైపు కేంద్రంలో ప్రధాని మోదీ అన్నదాతల పట్ల మరింత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాడని దుయ్యబట్టారు. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని చెప్పిన ప్రధాని మోదీ 2023వచ్చినా వారిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రైతులు నష్టాల ఊబిలో పడి ఆత్మ హత్యలకు పాల్పడుతున్నా ప్రధానికి చీమ కుట్టినట్టైనా లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడ బలుక్కొని రైతులకు చేస్తున్న అన్యాయంపై సీపీఐ, రైతు సంఘం పోరాటం ఉధృతం చేయనున్నాయనీ, ఆక్రమంలోనే ఈ నెల 26 న పోలవరం నిర్వాసితులను సమీకరించి అక్కడే భారీసభకు శ్రీకారం చుట్టామన్నారు. జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు పొందిన పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని, లక్ష కుటుంబాలకు పైగా ఉన్న నిర్వాసితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీల సహకారంతో ఇరిగేషన్ ప్రాజెక్టుల సాధన కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందు, ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, రామకృష్ణ, రంగయ్య, రమణ, నారాయణ స్వామి, గోపాల్, సంతోశ్ కుమార్, రాజేష్ గౌడ్, చిరంజీవి, నాగరాజు, వీరభ్ర స్వామి, నాగార్జున, మల్లికార్జున,పెద్దయ్య, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు పార్వతి ప్రసాద్, నియోజక వర్గం కార్యదర్శులు, మండల కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు వేలాది మంది రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉత్పత్తిలో జెన్‌కో రికార్డు

మేలో గత ఏడాది కంటే 12 శాతం అధిక సరఫరా

అధికారులను అభినందించిన ఛైర్మన్ విజయానంద్, చక్రధర్

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పాదక సంస్థ (ఏపీ జెన్‌కో) విద్యుత్ ఉత్పత్తిలో రికార్డు నమోదు చేసింది. మే నెలలో గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది ఏపీ జెన్‌కో 12 శాతం అధికంగా విద్యుత్ సరఫరా చేసింది. గత ఏడాది మే నెలలో రాష్ట్ర గ్రిడ్ విద్యుత్ డిమాండు 5947.39 మిలియన్ యూనిట్లు కాగా ఏపీ జెన్‌కో 1989.37 మిలియన్ యూనిట్లు సమకూర్చగా, ఈ ఏడాది మే నెలలో రికార్డు స్థాయిలో రాష్ట్ర విద్యుత్ డిమాండు 6430.72 మిలియన్ యూనిట్లకు పెరగ్గా ఏపీ జెన్‌కో 2917.99 మిలియన్ యూనిట్లను రాష్ట్ర అవసరాల కోసం గ్రిడ్‌కు అందించింది. ఏపీ జెన్‌కో రాష్ట్ర అవసరాల కోసం రాష్ట్ర గ్రిడ్‌కు గత సంవత్సరం మే నెలలో సరఫరా చేసిన విద్యుత్ కంటే ఈ సంవత్సరం మేలో 989.37 మిలియన్ యూనిట్లు అధికంగా సరఫరా చేయడం విశేషం. అలాగే నాగార్జున సాగర్ కుడిగట్టు జల విద్యుత్ కేంద్రం ఈ ఏడాది మార్చిలో 287.213 మిలియన్ యూనిట్ల అత్యధిక విద్యుత్ ఉత్పత్తి చేసింది. ప్రాజెక్టు 40 ఏళ్ల చరిత్రలో ఇదే అత్యధికం కావడం విశేషం. ప్లాంట్లలో ఉద్యోగులు అంకిత భావంతో కృషి చేయడం, ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు చక్కటి మార్గదర్శకంతో ప్రోత్సహించడం వల్లే ఏపీ జెన్‌కో విద్యుదుత్పత్తి పెరిగిందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కేవీఎస్ చక్రధర్ బాబు పేర్కొన్నారు. ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్ఎఫ్) పెరగడానికి పాటుపడినందుకు ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఏపీ జెన్‌కో ఛైర్మన్ కె.విజయానంద్, మేనేజింగ్ డైరెక్టర్ కేవీఎస్ చక్రధర్ బాబు ఉద్యోగులను అభినందించారు. డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ విద్యుత్ కేంద్రం (డాక్టర్ ఎన్‌టీటీపీఎస్) లో ఇటీవల ప్రయోగాత్మకంగా ఉత్పత్తి ప్రారంభించి గ్రిడ్‌కు అనుసంధానం చేసిన 800 మెగావాట్ల ఎనిమిదో యూనిట్ వాణిజ్య ఉత్పత్తి (సీఓడీ) కి వచ్చే నెల శ్రీకారం చుడతామని ఎండీ ఉద్యోగులకు తెలిపారు. దీంతో ఏపీ జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రాల సామర్థ్యం 5810 మెగావాట్ల నుంచి 6610 మెగావాట్లకు పెరుగుతుంది. ఏపీ జెన్‌కో (థర్మల్, హైడల్, సోలార్ కలిపి) మొత్తం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 8789.026 మెగావాట్లకు పెరగనున్నట్లు తెలిపారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరిస్తాం

వారం రోజుల్లో మరోసారి భేటీ

విద్యుత్ సంఘాల జేఏసీ ప్రతినిధులతో మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- అమరావతి: విద్యుత్ ఉద్యోగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హామీ ఇచ్చారు. విద్యుత్ ఉద్యోగసంఘాల ప్రతినిధులతో బుధవారం సచివాలయంలో పెద్దిరెడ్డి, పౌర సరఫరాలశాఖ మంత్రి కారుమూరు నాగేశ్వరరావు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగసంఘాలు, అసోసియేషన్లకు చెందిన ప్రతినిధులు ఉద్యోగుల డిమాండ్లను మంత్రులకు వివరించారు. ప్రస్తుత విధానం కొనసాగిస్తూ సింగిల్ మాస్టర్ స్కేల్ అమలు చేయాలని కోరారు. జెన్‌కో ఉద్యోగులకు అలవెన్స్‌లు, ఇతర అలవెన్స్‌లను యథాతథంగా కొనసాగించాలని, వెయిటేజీతో పాటు ఫిట్‌మెంట్లను కొనసాగించాలని, అలాకాని పక్షంలో అధిక ఫిట్‌మెంట్ ఇవ్వాలని కోరారు. ఇంధనశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యుత్ రంగం ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని ఉద్యోగులు సహకరించాలని కోరారు. ఆర్థిక లోటుతో ఉన్న విద్యుత్ రంగాన్ని కాపాడుకునేందుకు అన్ని రకాల ఖర్చులను తగ్గించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదే క్రమంలో ఉద్యోగుల డిమాండ్‌లను కూడా ప్రభుత్వం సానుకూలంగానే పరిశీలిస్తోందని తెలిపారు. అనంతరం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగసంఘాల డిమాండ్‌లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతామని అన్నారు. వారం రోజుల్లో మరోసారి ఉద్యోగసంఘాల ప్రతినిధులతో భేటీ ఏర్పాటు చేస్తామని, అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఏకసభ్య కమిషన్ నివేదికపై ఉద్యోగసంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో దానిని పూర్తిస్థాయిలో పరిగణలోకి తీసుకోవడం లేదని వివరించారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్, జెన్‌కో ఎండి, ట్రాన్స్ కో జెఎండి చక్రధర్ బాబు, ఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్, ట్రాన్స్ కో జెఎండి (విజిలెన్స్) మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





విశాలాంధ్ర 71వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

THE INSTITUTE OF COST ACCOUNTANTS OF INDIA
VIJAYAWADA CHAPTER
D.No. 59A-16-3/9B, RTC Colony, 3rd Road, Patamata, VIJAYAWADA - 520008.
Ph : 0866-2470514, 2493088
COURSES OFFERED
CMA FOUNDATION ■ CMA INTER ■ CMA FINAL
Registration & Enrollment for DECEMBER 2023 Examinations Commenced.
Last Date : 31-07-2023
Become a Qualified CMA and Avail Placements in MNC & BPO's

విశాలాంధ్ర 71వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
MODERN ACADEMY
Moghalrajpuram, VIJAYAWADA-520010. Cell : 94401 90494.
Chairman : Shri SUNKARA PAPARAO,
COURSES OFFERED
INTERMEDIATE : MEC & CEC
DEGREE : B.Com(Acc & Fin. Tax, Computers) • BBA
PROFESSIONAL COURSE : CMA Foundation • CMA Inter • CMA Final
Modern Academy - Unique Feature Students Can Complete Professional Course (CMA/ICWA) Along with Regular Graduation
HOSTEL FACILITY AVAILABLE
CAMPUS PLACEMENTS
37 YEARS

విశాలాంధ్ర
71వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
GUNTUR ENGINEERING COLLEGE
IS NOW MANAGED BY
KITS
KKR & KSR INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
AUTONOMOUS

APPVOVED BY AICTE & AFFILIATED TO JNTUK

విశాలాంధ్ర యాజమాన్యానికి మరియు పాఠకులకు
వార్షికోత్సవ శుభాకాంక్షలు
FiberX BROADBAND
సిరి ప్లాజా షాపు నెం : 68, పిల్లుట్ల రోడ్, పిడుగురాళ్ళ
Our Plans
➤ 30 MBPS 299*/-
➤ 60 MBPS 499*/-
➤ 100 MBPS 699*/-
➤ 200 MBPS 899*/-
పొందండి ఇన్స్టలేషన్ మరియు రౌటర్ ఉచితంగా
● 6 నెలలు తీసుకున్నవారికి ఇన్స్టలేషన్ ఫీతో పాటు 1 నెల ఉచితం
● 1 సంవత్సరం తీసుకుంటే ఇన్స్టలేషన్ మరియు 3 నెలలు ఇంటర్నెట్ ఉచితం
Refer చేయండి 1 నెల ఇంటర్నెట్ ఉచితంగాపొందండి
24 గంటలు సేవలు అందుబాటులో
FiberX BROADBAND
CONTACT :
8121312014, 9963696143



పిల్లలపై అత్యంత ప్రేమగల తల్లిదండ్రులు
వివిఐటిని
ఎలా కాదనగలరు ?
VVIT
NOBODY DOES IT BETTER
NAMBUR, GUNTUR, A.P, INDIA - 522 508. 91003 05336, 99510 23336. WWW.VVIT.NET, EAMCET CODE: VVIT

KITS is now Autonomous.!!
KITS
KKR & KSR INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
AUTONOMOUS

Address : Vinjanampadu, 522006 Guntur District
NBA ACCREDITATION
ACCREDITED WITH "A" GRADE BY NAAC
PERMANETLY AFFILIATED TO JNTUK
ARRPOVED BY AICTE
UG Courses - B.Tech
ECS I CSE I CSE (AI), CSC (DS)
EEE, M.Tech., Civil & IT
PG Courses
MBA I ECE (IOT), CSE (AI & ML)
CSE (DS), Mech. (Robitics)
EAMCET & ICET CODE KITS
విశాలాంధ్ర 71వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

విశాలాంధ్ర
వార్షికోత్సవ శుభాకాంక్షలు
విశాలాంధ్ర దినపత్రిక
71వ వార్షికోత్సవ
శుభ సందర్భంగా
యాజమాన్యానికి,
పాత్రికేయ మిత్రులకు
మరియు సిబ్బందికి
వార్షికోత్సవ శుభాకాంక్షలు...
మీ... గంజి చిరంజీవి
ఆప్కో చైర్మన్, అధ్యక్షులు : రాష్ట్ర చేనేత విభాగం

విశాలాంధ్ర 71
వార్షికోత్సవ శుభాకాంక్షలు
విశాలాంధ్ర దినపత్రిక
71వ వార్షికోత్సవ శుభ సందర్భంగా యాజమాన్యానికి, పాత్రికేయ మిత్రులకు మరియు సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు...
గుమ్మడి చంద్రం - మండల వైస్ యం.పి.పి, గొల్లపాలెం
దాసరి మెల్కియా - గ్రామ సర్పంచ్, గొల్లపాలెం
స్వర్ణ చిన్నప్ప - మండల వైయస్ఆర్సిపి నాయకులు, గొల్లపాలెం
గొట్టిపాటి వెంకటేష్ - మండల వైయస్ఆర్సిపి నాయకులు, గొల్లపాలెం
దార్ల లూర్దయ్య - మండల వైయస్ఆర్సిపి నాయకులు, గొల్లపాలెం
ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా

విశాలాంధ్ర
వార్షికోత్సవ శుభాకాంక్షలు
AP POLICE
సమాజంలో ప్రజలకు నిత్యం
మెరుగైన సేవలందించడమే పోలీసు లక్ష్యం
ఏ.పి. పోలీసు యాప్ ద్వారా ఫిర్యాదు చేసే బాధితులు
ఉన్న చోటు నుంచే పోలీసు సేవా సత్వర సత్కారం పొందవచ్చు
సమాజంలో శాంతి భద్రతలను నెలకొల్పేందుకు
ప్రజలు సహకారం అందించాలి
ద్విచక్ర వాహనాన్ని నడిపేటప్పుడు హెల్మెట్ ధరిద్దాం..
ప్రాణాలను కాపాడుకుందాం-కుటుంబానికి అండగా నిలుద్దాం...
గుంటూరు పోలీస్

71st ANNIVERSARY
విశాలాంధ్ర
వార్షికోత్సవ శుభాకాంక్షలు
విశాలాంధ్ర దినపత్రిక
71వ వార్షికోత్సవ శుభ సందర్భంగా
యాజమాన్యానికి, పాత్రికేయ మిత్రులకు
మరియు సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు...
డి. పద్మనాభుడు
తహశీల్దార్
తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది
ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా

విశాలాంధ్ర దినపత్రిక
71వ వార్షికోత్సవ శుభ సందర్భంగా
యాజమాన్యానికి, పాత్రికేయ మిత్రులకు
సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు...
మండవ నర్సింహారావు
మండల టీడీపీ అధ్యక్షులు

కొత్తపల్లి కోటేశ్వరరావు గుంటూరు జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి	మండవ పెద నర్సింహారావు కండ్రిక గ్రామ సర్పంచ్
వసల బాబు బి.సి. సెల్ రాష్ట్ర కార్యదర్శి	కార్యం-శెట్టి యోహాను మాజీ యం.పి.పి.
పెరికల అన్నమ్మ లూర్దయ్య మాజీ యం.పి.పి.	దేవరపల్లి పరిశుద్ధం వేమవరం యం.పి.టి.సి
మానుకొండ వెంకటేశ్వర్లు ఫిరంగిపురం టౌన్ కార్యదర్శి	ఆరె పున్నారెడ్డి క్లస్టర్
సంపతి నాగేశ్వరరావు క్లస్టర్	కొసన నాగరాజు క్లస్టర్

ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా

విశాలాంధ్ర 71st
వార్షికోత్సవ శుభాకాంక్షలు
71వ వార్షికోత్సవ శుభ సందర్భంగా
యాజమాన్యానికి, పాత్రికేయ మిత్రులకు
మరియు సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు...
దాసరి అనురాధ
మండల పరిషత్ అభివృద్ధి అధికారి
కె. రవిబాబు సూపరింటెండెంట్
మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది
ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా

విశాలాంధ్ర
వార్షికోత్సవ శుభాకాంక్షలు
71st ANNIVERSARY
విశాలాంధ్ర దినపత్రిక
71వ వార్షికోత్సవ
శుభ సందర్భంగా
యాజమాన్యానికి,
పాత్రికేయ మిత్రులకు
మరియు సిబ్బందికి
వార్షికోత్సవ శుభాకాంక్షలు...
షేక్. షహేలా నర్గీస్
మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు
ఫిరంగిపురం, గుంటూరు జిల్లా